వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 24, జూలై 2025 16 పేజీలు






# అందరూ అప్రమత్తంగా ఉండాలి



2 లో..

జంపన్నవాగు పరిశీలించిన సీతక్క, రాళ్ళవాగును పరిశీలించిన కలెక్టర్

విపత్కర పరిస్తితులలో అధికార యంత్రాంగం

అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త, : ములుగు జిల్లా వ్యాప్తంగా గడచిన రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ క్రమంలో లోతట్టు ప్రాంతాల ను, ప్రమాదకరంగా ఉన్న వంతెనల ను బుధవారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నిశితంగా పరిశీలించారు. ఆకస్మిక వర్షాలతో వచ్చే వరదల వల్ల జిల్లా, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేసి ఏటువంటి ప్రాణనష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వారికి సూచించారు. ములుగు జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దులలో వెంకటాపురం మండల పరిధిలో ఉన్న యాకన్నగూడెం రాళ్ళవాగు పై ఉన్న వంతెన పునర్నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు.

## బొగత జలపాతం సందర్శన రద్దు...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : గడచిన రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ములుగు జిల్లాలోని వాజేడు వెంకటాపురం మండలాలతో కలసి అంతర్రాష్ట్ర సరిహద్దులలో ఉన్న బొగత జలపాతం, ముత్యం దార జలపాతాలు,కొంగల జలపాతాలు, మామి డిలోద్ది జలపాతాలు, కృష్ణపురం జలపాతాలు పెను ఉధృతితో ప్రమాద్ కరంగా ప్రవహిస్తున్నాయి.

2వ పేజీలో...

## ఉప్పొంగిన బొగత...

ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న బొగత జలపాతం..

అబ్బుర పరుస్తున్న బొగత జలపాత సుందర దృశ్యం..

పర్యాటకులకు నో ఎంట్రీ.. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్ని అప్రమత్తం చేస్తున్న అధికారులు..



2 లో..


## విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ఎంజెపి గురుకుల పాఠశాల, ప్రభుత్వ వైద్యశాల తనిఖీ



16వ పేజీలో...



2వ పేజీలో...

## ఆగస్టు 15న హన్మకొండలో స్పోర్ట్స్ కళాశాల...

స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు పై స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ ను కలిసిన ఎమ్మెల్యేలు

హన్మకొండ బ్యూరో.ప్రభాత వార్త : హైదరాబాద్ టూరిజం ప్లాజా లోని తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ కార్యాల యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి నేతృత్వంలో ఎమ్మెల్యలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు కలిశారు.

# అందరూ అప్రమత్తంగా ఉండాలి...

*జంపన్నవాగును పరిశీలించిన మంత్రి సీతక్క, రాళ్ళవాగును పరిశీలించిన కలెక్టర్.. విపత్కర పరిస్తితులలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.*

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త, :** ములుగు జిల్లా వ్యాప్తంగా గడచిన రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ క్రమంలో లోతట్టు ప్రాంతాలను, ప్రమాదకరంగా ఉన్న వంతెనలను బుధవారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నిశితంగా పరిశీలించారు. ఆకస్మిక వర్షాలతో వచ్చే వరదల వల్ల జిల్లా, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేసి ఏటువంటి ప్రాణనష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వారికి సూచించారు. ములుగు జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దులలో వెంకటాపురం మండల పరిధిలో ఉన్న యాకన్నగూడెం రాళ్ళవాగు పై ఉన్న వంతెన పునర్నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ కురిసిన అధిక వర్షాలతో రాళ్లవాగు సమీపంలో తాత్కాలికంగా నిర్మిం చిన రహదారి వరద నీటి ప్రవాహంతో కొట్టుకు పోయిందని, ఈ క్రమంలో ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిందని తెలిపారు. వచ్చే మూడు రోజులలో అధిక వర్షాలు పడే అవకాశం ఉందని ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాగులు, వంకలు, చెరువులు, గోదావరి ఉగ్ర రూపం దాల్చి ప్రవహించే అవకాశం



ఉందని వరద నీరు చేరి రోడ్లు పై వచ్చినప్పుడు ప్రజలు, వాహనాదారులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, గోదావరి ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజల సౌకర్యార్థం పునరా వాస కేంద్రం ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికా రులను ఆదేశించారు. వర్షాల ప్రభావంతో పురాతన కాలం నాటి శిథిలా వస్థకు చేరీన ఇళ్లల్లో ఉంటున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించాలనీ అవసరమైన బోటు, రెస్క్యూ టీమ్ సిద్ధంగా ఏటూరునాగారంలో అందుబాటులో ఉన్నదని, గర్భిణి స్త్రీలు స్థానిక ఆసుపత్రికి తరలించాలనీ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ , దోమల మందు పిచికారి చేయాలనీ గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, జిల్లా మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, మండల ప్రత్యేక అధికారి సంజీవ రావు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# బొగత జలపాతం సందర్శన రద్దు...

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** గడచిన రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ములుగు జిల్లాలోని వాజేడు వెంకటాపురం మండలాలతో కలసి అంతర్రాష్ట్ర సరిహద్దులలో ఉన్న బొగత జలపాతం, ముత్యం దార జలపాతాలు, కొంగల జలపాతాలు, మామిడిలోద్ది జలపాతాలు, కృష్ణపురం జలపాతాలు పెను ఉధృతితో ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో జలపాతాల సందర్శకు వచ్చే పర్యాటకుల భద్రతా కారణాల దృష్ట్యా జలపాతాల సందర్శన మూసి వేయడం జరిగిందని, ఈ జలపాతాలను సందర్శించడానికి ప్రస్తుతం అనుమతి లేదని, ఈ సలహాను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించి, అవసరమైన అటవీ శాఖ, పోలీసు శాఖలలో కేసు నమోదు చేయడం జరుగుతుందని, తిరిగి పై జలపాతాలను సందర్శించే తేదీలను తర్వాత ప్రకటిస్తామనీ జిల్లా ఆటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

జిల్లా ఎస్పీ డా శబరిష్.పి ఐపిఎస్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త** భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ డా శబరిష్.పి ఐపిఎస్ ప్రకటనలో తెలియచేసారు. రాష్ట్రంలో వారం రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున లోతట్టు ప్రాంతాలలో గోదావరి పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూసించారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స ఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని తెలిపారు. వరద ప్రవాహాల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని సూచించారు. జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (డిడిఆర్ఎఫ్) బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విపత్కార పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని డయల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆగస్టు 15న హన్మకొండలో స్పోర్ట్స్ కళాశాల...

*స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు పై స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ ను కలిసిన ఎమ్మెల్యేలు...*

**హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త :** హైదరాబాద్ టూరిజం ప్లాజా లోని తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి నేతృత్వంలో ఎమ్మెల్యలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాల మరియు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటు పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు చర్చించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు అవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఉనికిచర్ల వద్ద జాతీయ రహదారి 163కి అనుకోని ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ స్థలంలో స్పోర్ట్స్ పాఠశాల ఏర్పాటుకు స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి గారి మద్దతుతో ఆగస్టు



15న స్పోర్ట్స్ పాఠశాలను ప్రారంభించేందుకు తాత్కాలిక భవనాన్ని, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. కావున స్పోర్ట్స్ పాఠశాలను ప్రారంభించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ గారు స్పోర్ట్స్ పాఠశాలను ఆగస్టు 15న ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఉప్పొంగిన బొగత...

ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న బొగత జలపాతం..

అబ్బుర పరుస్తున్న బొగత జలపాత సుందర దృశ్యం..

పర్యాటకులకు నో ఎంట్రీ..

**భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్ని అప్రమత్తం చేస్తున్న అధికారులు..**

**ప్రభాత వార్త వాజేడు :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వస్తున్న వర్షాలకు కొండలపై నుంచి జాలువారిన వరద నీరు ఒక్కసారిగా బొగత జలపాతం లోకి చేరడంతో బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుంది. చూపరులకు కనువిందు చేసే విధంగా బొగత ప్రవహిస్తుండడంతో సామాజిక మాధ్యమాల్లో బొగత జలపాతం విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ములుగు జిల్లా ఏజెన్సీలో భారీగా వర్షం కురుస్తోంది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చికుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం పరవళ్లు తొక్కుతుంది. గత కొద్ది నెలలుగా నీరు లేక వెలవెలబోయిన బొగత జలపాతం ఒక్కసారిగా జలకళ సంతరించుకుంది. బొగత జలపాతం అందాలు ప్రజలను అబ్బుర పరుస్తూ కనువిందు చేస్తున్నాయి. సందర్శనకు అనుమతి లేకపోవడంతో బొగతా జలపాతం వైపు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వాటర్ ఫాల్స్ వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. భారీగా వరద వస్తున్న నేపథ్యంలో



ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పర్యాటకులను అనుమతించడం లేదని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు ఎవరు బయటికి రావడానికి సాహసం చేయడం లేదు. వాజేడు మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో వర్షాలు విపరీతంగా కురవడంతో, డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతోంది. దీంతో ఆ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. వాజేడు మండలం పేరూరులో 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలె : మంత్రి సీతక్క

ఉదృతంగా ప్రవహిస్తున్న జలగ లంచ.. జంపన్నవాగు

వరదతాకిడికి గురైన గోడ.. రాకపోకలకూ అంతరాయం లేకుండా చర్యలు

**మేడారం ప్రభాతవార్త (జూలై 23) :** ఏజెన్సీలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు ప్రవహిస్తున్నాయి. ఈక్రమంలో విషయం తెలుసుకోని తాడ్వాయికి సమీపంలో ఉన్నటువంటి జలగలంచ ఉదృతంగా ప్రవహిస్తున్న ఆవాగును సందర్శించారు. వాగుప్రవాహన్ని పరిశీలించి మళ్లీ ప్రమాదం పొంచి ఉందన్నారు. వాగు ప్రవాహం బాగా ఉందని, వర్షం పెరిగితె ఆపద వస్తుందన్నారు. ఈవాగువల్లనె గతంలొ కూడ రాకపోకలు నిలిచాయన్నారు, తాడ్వాయి, పస్రా పోలీసు అధికారులు అప్రమత్తంతో సేవలందించి కాపాడారన్నారు. మేడారం, దాని పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మంత్రి సీతక్క, మార్కెట్ కమిటి చైర్మెన్ రేగకళ్యాణి సూచించారు. జంపన్నవాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. గతంలొ జరిగినట్లుగా కాకుండా ముందు జాగ్రత్తగా ఉంటె ఆపదరాకుండా ఉంటుందన్నారు. ఊరట్టం తూముల వాగుపోటెస్తుంది. దీనివలన కూడ జంపన్నవాగు వరద పెరుగుతుందన్నారు. వాగుల ప్రవాహం ఎప్పుడు పెరిగేది తెలవదని సూచించారు. లోతట్టులోని ప్రజలు అదికారులకు సమాచారాన్ని తెలిపితె అందుబాటులోకి వస్తారని తెలిపారు. అధికారులు అందుబాటులొ ఉండాలె.. వర్షాలు ఎడతెరుపి లేకుండా కురుస్తున్నాయి. అన్నిశాఖల అదికారులు అందుబాటులొ ఉండాలని మంత్రి సీతక్క ఆధేశించారు. వాగులు పొంగడం రహదారులు పైవాహనాలు నిలిచి పోవడం విపత్కర సంఘటనలు చోటుచేసుకుంటాయని తెలిపారు. అందుబాటులో ఉంటె సమాచారం అందగానే సందర్సించి ఆదుకోవడం చేయవచ్చును. కలెక్టర్‌కు సమాచారం అందిస్తే ఇంకా బాగుంటుందన్నారు. వర్షాలు తగ్గితె పర్వాలేదు కాని పెరిగితె లోతట్టు గ్రామాలు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. అన్నిమండలాల్లో అధికారులు అలర్ట్‌గా ఉన్నట్లయితె సంఘటన వద్దకు వెల్లవచ్చున్నారు.



## అక్కల్‌చెడకు బాట చేపలకు వేట

చెన్నారావుపేట, జూలై 23, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామ పరిసర ప్రాంతం చేపల వేటకు నిలయంగా మారుతుంది అని చెప్పడానికి బుధవారం కనిపించిన దృశ్యాలు నిదర్శంగా కనిపిస్తున్నాయి. రెండు రోజులుగా ఓ మోస్తారు భారీ వర్షాలు కురిశాయి. దీంతో మండలంలోని ముగ్దుంపురం ఊరచెరువు, చేపలకు ప్రసిద్ధి గాంచిందిగా చెప్పవచ్చు. కాగా ఈ చెరులోకి గురిజాల, గుంటూరుపల్లి, అక్కల్‌చెడ గ్రామాల నుండి వరద నీరు చేరుతుంది. కాగా భారీ వర్షం కురిసిన నేపథ్యంలో బుధవారం ఉదయమే స్థానికులు గ్రామ సమీపంలోని వట్టెవాగుకు చేరుకున్నారు. వరద నీరంత చెరువులోకి రావడంతో అందులో ఉన్న చేపలన్ని వరద నీటిలోకి రాసాగాయి. దీంతో స్థానిక ముదిరాజ్ కులస్తులే కాకుండా ఇతర కులాల వారంతా వాగు వద్దకు చేరుకొని చేపలు పట్టసాగారు. ఇట్టి సమాచారం తెలుసుకున్న సమీప గ్రామాలు, మండలాలకు చెందిన వారు సైతం అధిక సంఖ్యలో ద్విచక్ర వాహనాలు ఆటోలలో అక్కల్‌చెడకు చేరుకొని అక్కల్‌చెడ నుంచి వాగులోకి చేరుకున్నారు. దీంతో ఆ మార్గం రద్దీగా ఉండగా వాగు ప్రాంతం చేపల వేటతో సందడిగా మారింది. ఎక్కడ చూసినా రెండు నుంచి ఐదు కిలోల పైన్నే చేపలను పట్టుకున్నారు. సుమారు వందల సంఖ్యలో జనాలు రాగా క్వింటాళ్లలోనే చేపలు పట్టి ఉంటారని స్థానికులు అంటున్నారు. ఏదేమైనా వర్షాకాలం ప్రారంభంలో గ్రామ సమీపంలో ఇదే సందడి నెలకొందని అంటున్నారు. కాగా చెరువులోని చేపలన్ని పోయి నష్టపోయామని ముదిరాజ్ కులస్తులు పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

చెన్నారావుపేట, జూలై 23, ప్రభాతవార్త



పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఆంగోతు భద్రయ్య అన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో చెన్నారావుపేట తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వివిధ క్యాడర్‌లలో బదిలీలు పదోన్నతులు నిలిచిపోయాయన్నారు. పదవీవిరమణ పొందిన వారికి బెనిఫిట్లు అందడం లేదన్నారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

**-డిటిఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం....**

కాగా డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వం నమోదును ప్రారంభించారు. ఈ మేరకు స్థానిక కస్తూర్బా గురుకులంతో పాటు ఇతర ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులకు అండగా డీటీఎఫ్ ఎల్లప్పుడు ఉంటుందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఆర్.ఉమాశంకర్, జిల్లా కౌన్సిలర్లు, యాకన్న, కొమురయ్య, వెంకటేశ్వర్లు, గురుకులం స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా అనంతరెడ్డి

చెన్నారావుపేట, జూలై 23, ప్రభాతవార్త





సిపిఐ చెన్నారావుపేట మండల కార్యదర్శిగా పత్తి అనంతరెడ్డి ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో జరిగిన మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘ బాధ్యులు తెలిపారు. అలాగే సహాయ కార్యదర్శిగా గుగులోతు నర్సింహాలతో పాటు మరో 9మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారావుపేట సమీపంలోని పాఖాల వట్టెవాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా జరుగాలన్నారు. అలాగే సొసైటిలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఈ నెల 30, 31న వరంగల్‌లో జరిగే సిపిఐ జిల్లా మహాసభలకు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కాగా తమకు రెండోసారి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, గుంపెల్లి మునీశ్వర్, అక్కపెల్లి రమేష్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పంటల ఆరోగ్య కార్డులను రైతులు వినియోగించుకోవాలి

చెన్నారావుపేట, జూలై 23, ప్రభాతవార్త



వివిధ రకాల పంటల సాగుబడి సమాచారానికి సంబంధించిన ఏరువాక సాగుబడి పంటల ఆరోగ్యదీపిక కార్డులను రైతులు వినియోగించుకోవాలని నర్సంపేట ఏడీఏ దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటి చైర్మన్ మురహరి రవితో కలిసి బుధవారం రైతులకు ఈ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్డు ఎంతో విలువైందన్నారు. ప్రతి యేటా రైతులు సాగు చేసే పంటల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా పంట విస్తీర్ణం తెలుసుకోవడం రైతలకు గుర్తింపు లభిస్తుందన్నారు. అలాగే భీమా సౌకర్యం ఉండటం రైతులకు ఎంతో మంచిదన్నారు. ప్రతి రైతు ఈ కార్డులను పూర్తి చేసి సమీపంలోని వ్యవసాయ అధికారులకు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో గోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, సొసైటి సీఈవో పులి రమేష్, డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేయూ ఏబీవీపీ అధ్యక్షులుగా హరికృష్ణ

**- కార్యదర్శిగా మేకల జ్ఞానేశ్వర్**

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 23 ప్రభాతవార్త :





అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కాకతీయ విశ్వ విద్యాలయం శాఖ నూతన కమిటీని విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన సమావేశంలో బుధవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఉబ్బటి హరికృష్ణను, కార్యదర్శిగా మేకల జ్ఞానేశ్వర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "నూతన నాయకత్వం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తుందని, విద్యా ప్రమాణాలపెంపు, విశ్వవిద్యాలయంలో దేశభక్తి, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇవ్వడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. అధ్యక్షుడు కార్యదర్శి తమ నియామకానికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారంకోసం నిరంతరంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా సాయికుమార్, రాజ్ కుమార్, ఫణీంద్ర, వీరన్న, చరణ్ గౌడ్, జాయింట్ కార్యదర్శిలుగా శివంజి, రోహిత్, ప్రవీణ్ కుమార్, హరికృష్ణ, ఉమేష్, కార్యవర్గ సభ్యులుగా నవీన్ యాదవ్, రాము, సురేంద్ర, విద్యార్థి శక్తి శివరాజ్ ఎనుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు, వరంగల్ విభాగు సంఘటన మంత్రి పృథ్వీరాజు, యూనివర్సిటీ ఇంచార్జి డా.నిమ్మల రాజేశ్, అంబాల కిరణ్, అగపాటి రాజు కుమార్, విశ్వవిద్యాలయ నాయకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా విత్తనాలు ఎరువుల దుకాణంలో పోలీసుల తనిఖీలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లావ్యాప్తంగా విత్తనాలు ఎరువులు దుకాణంలో పోలీసు తనిఖీలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్ లతో సంయుక్తంగా ఏర్పడి జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న విత్తన ఎరువుల దుకాణంలో, ఎరువుల స్టాక్ పై తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఎరువుల సంచులపై ఉన్న లేబుల్ తో పాటు లేబుల్లో ఉన్న వివరాలు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాములలో నిలువ ఉంచిన విత్తన సంచుల ఎరువుల వివరాలను సేకరించారు. లైసెన్స్ వివరాలను అలాగే ఎరువుల సంచులను సరఫరా చేసిన కంపెనీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫెర్టిలైజర్స్ షాప్ లపై ప్రతి రోజు తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో ఆయా పోలీస్ స్టేషన్ల సఎస్సై లు, తహసిల్దార్ లు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే డిఎస్ఎఫ్ఐ పోరాటం

నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం డిఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని రాష్ట్ర నాయకులు కేలోతు సాయికుమార్ అన్నారు. బుధవారం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి బానోతు దేవేందర్ ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా వివిధ విద్యార్థులు డిఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సాయికుమార్ అజ్మీర వెంకట్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ దేశంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య సిద్దంగా ఉందని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ) తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు చదువును దూరం చేసే దుర్మార్గపు ఆలోచనతోటి ఎన్ఈపీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాలికి వదిలేసే ప్రయత్నం చేస్తుందని అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించలేకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో దాదాపు 8600 కోట్ల రూపాయల ఫీజు రాయంబర్సెమంట్ ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, అశోక్, రాజేష్, సందీప్, ప్రకాష్, తిరుపతి, మహేష్, సందీప్, దినేష్, మోహన్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు గుర్తించి పేద ప్రజలకు పంచాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి**

నెక్కొండ, జులై 23, ప్రభాతవార్త



ప్రభుత్వ భూములు గుర్తించి పేద ప్రజలకు పంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 7వ, నెక్కొండ మండల మహాసభ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో కనుకుల దేవపాల మెరుగు మల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ రాష్ట్రంలో దున్నే వాడికే భూమి కావాలని ఆనాడు నినాదించి పేద ప్రజల పక్షాన నిలబడి నైజాం నిరంకుశ వ్యతిరేకంగా పోరాటం చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని వరంగల్ జిల్లాలో అనేకచోట్ల పేద ప్రజలు నివసించేందుకు నివాసం కోసం గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని తక్షణమే వారికి ప్రభుత్వం చొరవ తీసుకొని ఇంటి పట్టాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ఒక సిద్ధాంత పరమైన ముందు అడుగుతో పేదల ప్రక్షాళన నిలబడినందుకే నేటికి సజీవంగా ముందుకు వెళుతుందని భూమండలం, సూర్యచంద్రుడు ఉన్నంతవరకు ఎర్రజెండా ఉనికి కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే బాష్మియా, పనస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, సంఘీ ఎలేందర్, గుండె బద్రీ, తోట చంద్రకళ, సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, జిల్లా సమితి సభ్యులు గోవర్ధన్, మియాపురం ఎండి. అక్బర్, సిపిఐ నెక్కొండ మండల చిలుకలపెల్లి శ్రీనివాస్, మగపోతుల సావిత్రి, బక్కి నర్సయ్య, దబెట్ట వీరయ్య, నీరటి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## భూపాలపల్లి నియోజకవర్గానికి మంత్రులు వచ్చేది అభివృద్ధి కోసమే

**18 నెలల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కంటికి కనబడడం లేదా**

**అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు**

**పదేళ్ల మీ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరా ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడేది**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

*భూపాలపల్లి, జూలై 23, ప్రభాతవార్త*



భూపాలపల్లి నియోజకవర్గానికి మంత్రులు వచ్చేది అభివృద్ధి కోసమేనని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఫైర్ అయ్యారు. ఈరోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే విలేకరుల సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్లలో చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను మా ప్రజా ప్రభుత్వ ఏర్పడిన పద్దెనిమిది నెలల్లోనే చూపించామని ఎమ్మెల్యే అన్నారు. అకాల వర్షాలతో మొరంచపల్లి, వెంకటేశ్వర్లపల్లి, గుమ్మడవెళ్లి, కుందనపల్లి తో పాటు మరికొన్ని ఊర్లు నీట మునిగి, వరదల్లో మనుషులు కొట్టుకుపోయే అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కనీసం సాయం చేయకపోక పరామర్శకు కూడా రాలేదని విమర్శించారు. ఇప్పుడు మాజీ మంత్రి కేటీఆర్ భూపాలపల్లికి ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. పద్దెనిమిది నెలల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కంటికి కనబడడం లేదా బీఆర్ఎస్ నేతలకని ఎద్దేవా చేశారు. కొత్తపల్లిగోరి, టేకుమట్ల నూతన మండలాల్లో ఎంపీడీవో, ఎమ్మార్వో బిల్డింగులను నిర్మిస్తున్నామన్నారు. మొన్ననే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా తాత్కాలిక భవనంలో పోలీస్ స్టేషన్ ను ప్రారంభినట్లు తెలిపారు. కొత్తపల్లిగోరి లో త్వరలోనే శాశ్వత పోలీస్ స్టేషన్ భవనానికి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఇతర అన్ని శాఖల భవనాలకు అవసరమైన స్థలాలను గుర్తించి వాటిని కూడా ప్రారంభిస్తామన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ రెండు పడక గదుల ఇళ్లను ఇస్తున్నామన్నారు. అదేవిధంగా, మరో 102 మంది నిరుపేదలను ఇళ్లకోసం దరఖాస్తులు చేసుకోమన్నాం, వారందరికీ త్వరలో ఇళ్లను కేటాయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మీ ప్రభుత్వ హయాంలో పెద్దకుంటపల్లిలో మీరిచ్చిన రెండు పడకల గదుల ఇళ్లు అమ్ముకున్న మీ నేతల నుండి ఇళ్లను రికవరీ చేసి, నిజమైన పేదలకు కేటాయిస్తామని అన్నారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో నియోజకవర్గానికి చుక్కనీరు రాలేదన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ను గెలిపించి, బీఆర్ఎస్ ను బొంద పెట్టడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పదేళ్ల మీ ప్రభుత్వ పాలనలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరా ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడేదని ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయంలో లక్ష పత్రి పూజలు

*కాళేశ్వరం, జూలై 23, ప్రభాతవార్త*

ఈనెల 25 నుండి ఆగస్టు 23 వరకు శ్రావణమాసం సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం కాళేశ్వరంలో లక్షపత్రి పూజలు నిర్వహించబడునని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున లక్ష పత్రి పూజలు జరుపుకునేవారు రూపాయలు ఎనిమిది వేలు దేవస్థానం కౌంటర్లో చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాలని కోరారు. ఒకరోజు ఐదు పూజలు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9676705067,6303761693 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఆలయ అర్చకులుగా 5గురు నియామకం..!

**వివరాలు వెల్లడించిన ఆలయ ఈవో మహేష్**

*కాళేశ్వరం, జూలై 23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరంలో గల శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానం లో ఖాళీగా ఉన్న ఐదు అర్చక పోస్టుల నియమకం నియమకం కోసం ఈనెల 22న దేవాదాయ ధర్మా దాయ శాఖ కార్యాలయంలోనే ధ్యాన మందిరంలో సెలక్షన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్. మహేష్ తెలిపారు. మొత్తం 40 మంది సభ్యులకు హాల్ టికెట్స్ పంపించగా పరీక్షలో 32 మంది పాల్గొన్నట్లు తెలిపారు. అందులో సంగనభట్ల విజయకుమార్, పనకంటి కశ్యప్ శర్మ, రావుల రాజకుమార్, త్రిపురారి శ్రవణ్ కుమార్, కాకిరాల పవన్ శర్మ అనే ఐదుగురు నియమితులైనట్లు వెల్లడించారు. నియమితులైన వారికి నియామక ఉత్తర్వులు త్వరలో జారీ చేయడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## కోట్టే బుచ్చమ్మ సంవత్సరికంలో పాల్గోన్న కాంగ్రెస్ నాయకులు

*కాటారం, జూలై 13, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టే శ్రీశైలం, శ్రీహరిల తల్లి బుచ్చమ్మ సంవత్సరికం కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గోని బుచ్చమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. పరికి పల్లె గ్రామానికి చెందిన జక్కు మల్లమ్మ దిశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, అంగజల అశోక్, కొట్టె ప్రభాకర్, కడారి విక్రం, గద్దం కొమురయ్య యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, కొండగోర్ల రామనారాయణ,కోట్టే సతీష్, వినయ్ రావు, దోంగిరి రవి, దోంగిరి చిరంజీవి, గోనె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పోలీసుల అదుపులో గంజాయి అనుమానితులు...!?

*కాళేశ్వరం, జూలై 23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల కాళేశ్వరం పోలీసుల అదుపులో ముగ్గురు గంజాయి అనుమానితులు అదుపులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. కాటారం సబ్ డివిజన్ లోని ఆయా మండలాల పరిధిలో కాళేశ్వరం పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురు అనుమానితులు తప్పించుకొని తిరుగుతున్న క్రమంలో మాటు వేసి కాళేశ్వరం పోలీసులు అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే కాలంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ రామచంద్రరావు నేతృత్వంలో అనేక తనిఖీలు చేపట్టి అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతామని తెలియజేశారు. ఈ క్రమంలో గంజాయికి సంబంధించిన అనుమానిత వ్యక్తులు పోలీసులకు అదుపులోకి తీసుకోవడం గమనార్హం.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**వైద్యాధికారిణి దీప్తి**

*మహాముత్తారం, జూలై 23, ప్రభాతవార్త*



మహ ముత్తారం మండలంలోని మాదారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం వైద్యాధికారిణి దీప్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ యొక్క వైద్య శిబిరంలో 110 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారానే అనారోగ్యాల భారిన పడకుండా ఉంటామని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ రాజకుమారి, సూపర్వైజర్ హేమలత, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, ఉపాధ్యాయులు అంజయ్య, దివ్య, శేఖర్, రాజు, విశ్వనాథం, శ్రీశైలం, హెచ్.రాజు, మమత, జితేందర్, ఏఎన్ఎం రాధిక, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కురిసిన భారీ వర్షం

*పినపాక,ప్రభాత వార్త,జూలై 23*

మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని పెద్దవాగు ఉదృతంగా ప్రవహించింది,చెరువులు నిండి పొంగి పొర్లాయి. మండల పరిధిలోని గోపాలరావుపేట,ఇ బయ్యారం, తదితర గ్రామాలలో వర్షపు నీరు రహదారిపై చేరి ప్రజలు ఇబ్బందికి గురయ్యారు. ఎటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్థానిక అధికారులు ఎంపీడీవో తాసిల్దార్ ఎంపీ ఓ మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలను సందర్శించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలకుండా చర్యలు తీసుకున్నారు. వరదలు వల్ల ఎవరికైనా ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపినట్లైతే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ గోపాలకృష్ణ కోరారు.మండల పరిధిలోని పలు ప్రాంతాలను స్థానిక ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ బుధవారం సందర్శించి ప్రజలకు తగు సూచనలు చేశారు భారీ వర్షాలు పడి వరదలు వచ్చే సమయంలో ఎవరో కూడా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సహాయం పొంది సురక్షి త ప్రాంతాలకు వచ్చేలా సహకరించాలని సూచించారు. భారీ వర్షాలు పడే నేపథ్యంలో నియోజవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు ప్రజలకు తగిన సూచనలు ఇస్తూ వరదలు వచ్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని, అధికారులకు సహకరిస్తూ సురక్షి త ప్రాంతాలకు రావాలని

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

*మల్హర్ రావు, జూలై 23, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి శ్రీజ, తహసిల్దార్ రవికుమార్, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని మల్లారం, కొయ్యూరు గ్రామాలలోని ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న ప్రస్తుత దశలో రైతులకు అవసరమైన యూరియా మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులను ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే రైతులకు విక్రయించాలని, ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలకు విక్రయించిన, అక్రమంగా ఎరువులను నిలువ చేసిన కఠిన చర్యలు తప్పవని ఎరువుల దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.**

*కరకగూడెం, ప్రభాత వార్త:*

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించిందని ,కావున మండల ప్రజలు ఎవరు బయటకు రాకుండా జాగ్రత్తగా ఉండాలని ,అలాగే ఏదైనా సంఘటన జరిగితే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలు ఈ నెంబర్ 9347149313 కు సమాచారం అందించాలని అన్నారు.

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

*ప్రభాతవార్త సుబేదారి:*

హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీకి సంబంధించిన పళ్ళు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యాలయానికి నిత్యావసర సరకుల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, ఇతర నిత్యావసర సరకులను తాజాగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థినులకు తయారు చేసిన భోజన పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాలులో పాఠశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థినుల కోసం వండిన



భోజనం బాగుందని మెచ్చుకున్నారు. అనంతరం విద్యాలయంలో ఆటలు ఆడుకోవడానికి స్పోర్ట్స్ మెటీరియల్ ఉందా అని, ఆటలు ఆడుతున్నారా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ రికార్డ్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి, పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆర్టీసీకి ఊపిరి మహాలక్ష్మి పథకం

*జులై 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



మహాలక్ష్మి ్మ పథకం తోటి ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) రమేష్ రాథోడ్ అన్నారు. మహాలక్ష్మి ్మ పథకం డిసెంబర్ 9, 2023 నుండి అమలై నేటి వరకు 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన సందర్భంగా స్థానిక హనుమకొండ బస్టాండ్ లో బుధవారం ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్ (ఆపరేషన్) ఏర్పాటు చేసిన మహిళా అభినందన సభలో హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు . ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ 200 కోట్ల మహిళా ప్రయాణికులను వారి గమ్మన స్థానానికి చేరవేర్చి రూపాయలు 6680 కోట్ల ప్రయాణం చార్జీలను ఆదా చేసినందుకు రాష్ట్ర మహిళలందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు ఆర్టీసీ నష్టాలు ఉండేదని కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ్మ పథకంతో నష్టాలు పోయి లాభాల బాటలో కి వచ్చిందని అన్నారు. ప్రతి ఒక్క బస్సులో 70 శాతం మహిళా ప్రయాణికులు ఉంటే కేవలం 30 శాతం మాత్రమే పురుష ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. మహిళలకు ఎన్నో పనులు ఉంటాయని ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వాళ్ళు, కాలేజీలకు వెళ్లేవాళ్లు, మార్కెట్కు వెళ్లేవాళ్ళు, హాస్పిటల్లో పనిచేసేవాళ్లు, షాపుల్లో పనిచేసే వాళ్లు, ఇతర ప్రాంతాలకు వెళ్లి రోజువారి కూలీ చేసుకునే వారు, ఇంకా అనేక రంగాల్లో పనిచేసే వాళ్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ పథకం వల్ల మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని, ప్రయాణ ఖర్చులు పూర్తిగా ఉచితం అవడంతో వారి జీవనశైలి లో మార్పు వచ్చిందని అన్నారు. ఆర్టిసి కూడా అనేక డిపోలో నష్టాలు చవి చూశారని, ఈ పథకం వల్ల ఆర్టీసీ లాభాల బాట పట్టిందని అన్నారు. అంతేకాక ఈ పథకం వల్ల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రాలన మహిళలందరూ ఉపయోగించుకొని ఉన్నత స్థితికి రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమం ఉద్దేశించి డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ మహాలక్ష్మి ్మ పథకం ద్వారా పెరిగిన ప్రయాణికుల రద్దీ దృశ్య 112 ఎలక్ట్రికల్ బస్సులను వరంగల్ 2 డిపోలో ప్రవేశపెట్టామని, 40 కొత్త డీజిల్ బస్సులను కూడా ప్రవేశపెట్టాలని అన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం

*జులై 23, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :*

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలను పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష పైన సంతోష్, ఏఐఎఫ్డిఎస్ గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శులు నరసింహారావు, మర్రి మహేష్, రాచకొండ రంజిత్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్య సంస్థల బంధు బుధవారం రోజున హనుమకొండ నగరంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విజయవంతం అయిందన్నారు. ఈ సందర్భంగా వారు హనుమకొండలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం అశోక జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు. విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ చదువుకుంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురుకులాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదన్నారు, ఈ మధ్యకాలంలో తెలంగాణలో ఫుట్ పాయిజన్ అయి 48 మంది విద్యార్థులు రాష్ట్రంలో చనిపోవడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక




తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ ల లో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలి అన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న కూడా రాష్ట్రంలో ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్య రంగాన్ని తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలకు కొమ్ము కాస్తుందన్నారు, వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు స్టాలిన్, సాయికుమార్. గణేష్, పవన్. ఆదిత్య, సందీప్, చరణ్, ప్రణీత్. అరుణ్, భరత్, గణేష్. రాజ్ కుమార్, అజయ్. సందీప్, ప్రతిమ, ప్రవళిక. అంజలి తదితరులు పాల్గొన్నారు.






## స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ జయష్ రంజన్ ను కలిసిన వరంగల్ ఎమ్మెల్యేల బృందం

*ప్రభాతవార్త సుబేదారి:*

ఉమ్మడి వరంగల్ జిల్లా కి స్పోర్ట్స్ స్కూల్ !! క్రికెట్ స్టేడియం మంజూరు చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ఐఏఎస్ గారిని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి గారు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గార్లతో కలిసి వినతి పత్రం అందజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ గారుఅనంతరం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయష్ రంజన్ ఐఏఎస్ గారు సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే స్పోర్ట్స్ స్కూల్ అండ్ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడాకారీ అధికారి అశోక్ కుమార్, నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శ్యామ్ కుమార్, అథ్లెటిక్స్ సెక్రెటరీ సారంగపాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## మిగులు భూములను పేదలకు పంచాలి

*బీబీనగర్, జూలై 23 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని, కనీస వేతనాలు చట్టం అమలు చేసి రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూమి, కూలీ పోరాటాలను ఉధృతంగా నిర్వహిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ప్రారంభ సూచికగా సంఘం జెండాను నాగయ్య ఆవిష్కరించన అనంతరం కేరళ మాజీ ముఖ్యమంత్రి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులో ఒకరైన కామ్రేడ్ వి.ఎస్ అచ్యుతానందన్ మృతికి కమిటీ సంతాపాన్ని తెలియజేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.. గత పాలకులు పది సంవత్సరాలు మాటలతో కాలమెల్లదీశారని విమర్శించారు. నేటి ప్రభుత్వము అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని అమలు చేయడం లేదని అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది వ్యవసాయ కార్మికులు పేదలు తమ నివాస ప్రాంతాల్లో సరైన పనులు దొరకక కనీస వేతనం అమలు జరగక నేటికీ వలసలు పోతున్న పరిస్థితి ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, నారీ ఐలయ్య, పొన్నం వెంకటేశ్వర్ రావ్ , మచ్చ వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పొలు, ప్రజా సంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, యస్.డి ఉమర్, మేకల బాబు, బండారి శ్రీరాములు, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి సంబరాలలో మంత్రి సీతక్క

ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు..
ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి సీతక్క..
ఉచిత బస్సు ప్రయాణ సంబరాల్లో పాల్గోన్న మంత్రి...



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఒకటైన మహాలక్ష్మి పథకం అమలులో మహిళలలకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా మహాలక్ష్మి సంబరాలు నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సంబరాల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రీజినల్ మేనేజర్ డి.విజయ భాను, డి.ఎం. ఎం.రవిచంద్ర, సంబంధిత అధికారులు పాల్గొని ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ప్రయాణ భారం లేకండా మహాలక్ష్మ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలను మహిళలు పూర్తి చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళల ఉచిత ప్రయాణంతో రూ.6700 కోట్లు వారికి ఆదా అయ్యిందని, ఆ మొత్తాన్ని ఆడబిడ్డల తరుపున ప్రభుత్వమే ఆర్టీసికి చెల్లిం చిందన్నారు. మహిళల విజయాలను జీర్ణించుకోలేక ఉచిత ప్రయాణాన్ని కొంత మంది అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహిళల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని...అందుకే ఉచిత ప్రయాణంతో పాటు వడ్డి లేని రుణాలు, రూ.500 కే వంట గ్యాస్, 200 యునిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పిస్తున్నట్లు చెప్పారు.ములుగులో ఆదునాతన బస్టాండ్ ను నిర్మణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మేడారం, చుట్టుపక్కల ప్రాంతాలకు భక్తులు, పర్యాటకుల సంఖ్య పెరుగుతున్నందున బస్సు సర్వీసులను పెంచాలని అధికారులకు సూచించారు. అయితే మంత్రి సీతక్క తన హోదాను పక్కన పెట్టి ఆర్టీసీ బస్సులో సాధారణ ప్రయాణికురాలిగా ప్రయాణించి మహిళలు, ఆర్టీసీ బస్సు, కండర్టర్ తో మాట్లాడి ఉచిత ప్రయాణంపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.మంత్రి తమతో పాటు ప్రయాణించి,అప్యాయంగా పలకించడంతో మహిళా ప్రయాణికుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ప్రయాణ సమయంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణ అనుభావాలు తెలుసుకొన్నారు. మహిళా ప్రయాణికులకు స్వీట్లు తినిపించి సంబురాలు నిర్వహించారు.ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చేసిన ఆర్టీసీ సిబ్బందికి సన్మానం చేశారు.

# ములుగులో భారీ వర్షాలు...బి అలర్ట్...

అధికారుల అప్రమత్తం చేస్తున్న మంత్రి సీతక్క..
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచన..
ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశాలు..
జలపాతాల సందర్శనకు పర్యాటకులు పర్యటించకుండా సహకరించాలని వినతి...
ప్రమాదకర ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచన






**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన భారీ వర్షాల వల్ల ఏర్పడే విపత్కర పరిస్థితుల గురించి జిల్లా అధికార యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు లను వరద ముప్పును ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై మంత్రి సీతక్క అడిగి తెలుసుకున్నారు. ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి. మంత్రి సీతక్క.భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి పొర్లు ఉండడంతో పర్యాటకులు జల పాతాల వద్దకు వెళ్లకుండా హెచ్చరిక బోర్డు లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిరంతరం అధికారులు 24 గంటల పాటు విధులను నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. మన జిల్లాలో వంద కిలోమీటర్ల మేర గోదావరి పరివాహక ప్రాంతం ఉందని ఇతర రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిస్తే ఆ వర్షపు నీరంతా ఇక్కడి ప్రాంతం నుండే తరలి పోతూ గ్రామాలను ముంచేస్తుందని,1986 సంవత్సరంలో జరిగిన సంఘటన భయాందో ళనలు గురిచేసిందని, తిరిగి 2022, 2023 సంవత్సరాలలో పలు రకాల సంఘటనలు జరిగాయని వివరించారు. గతంలో ఇదే ప్రాంతంలో టర్నాడో సుడిగాలి కారణంగా లక్షలాది చెట్లు కూలిపోవడం జరిగిందని,అలాంటి సుడిగాలి గ్రామాల పైకి వస్తే ఎలాంటి విపత్తు జరుగుతుందో ఊహించకుండా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నీరు గ్రామాల్లోకి రాకుండా ఏటూరునాగారం, మంగపేట మండల సమీపంలో కరకట్టల నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నిరంతరం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాలని అన్నారు. జిల్లాలో వరద ముప్పు రాత్రి వేళలో జరుగుతుండడంతో ప్రాణ నష్టం జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని జరిగే ముప్పును అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షి త ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. అత్యవసర సమయాలలో డబ్బులను వాడుకోవడానికి కలెక్టర్లకు ఇటీవలనే ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులను కేటాయించారని, రాష్ట్రంలోనే ములుగు జిల్లాను రెడ్ జోన్ గా వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారని తెలిపారు. ఈనెల 27 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రభుత్వ ఉద్యోగులు సెలవులపై వెళ్లవద్దని కోరారు. చేపల వేటకు వెళ్లే వారిని కట్టడి చేయాలని, ప్రమాదకరంగా ఉన్న రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాలలో కురుస్తున్న వర్షం నీటిని బయటి ప్రాంతాలకు తరలించడానికి పలు రకాల వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వరద ముక్కుని ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం. దివాకర టి.ఎస్,జిల్లా కలెక్టర్.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ వరద ముప్పును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, ముందస్తుగా నాలుగు బోట్లను ఏర్పాటు చేయడంతో పాటు ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ టి ఆర్ ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. జిల్లాలో 800 పైగా పలు రకాల చెరువులు ఉన్నాయని, ప్రస్తుతం వాటిలో మీరు నిలకడగా ఉందని, లోతట్టు గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను పలు ఆస్పత్రులకు తరలించడం జరిగిందని, ముక్కు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. విపత్కర పరిస్థితులలో సేవలకు డిడిఆర్ఎఫ్ బలగాలు సిద్ధం.డాక్టర్ శబరీష్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ.జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా 11 స్థలాలలో ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉండడంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని, డిడిఆర్ఎఫ్ బలగాలను సిద్ధం చేశామని ఆయన వివరించారు.




## స్వచ్ఛ సర్వేక్షన్ 2025 కి కేంద్ర బృందం సర్వే

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ములుగు జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 కి కేంద్ర బృందం సర్వే చేపట్టింది.స్వచ్ఛా సర్వేక్షణ్ ప్రత్యేక ఆప్ ద్వారా సర్వే నిర్వహించి ఉత్తమ గ్రామ పంచాయితీలకు గాను పురస్కారాలు అందించనున్నారని,ములుగు జిల్లా వ్యాప్తంగా 10 మండలాలు,171 గ్రామపంచాయితీలు ఉన్నాయన్నారు. ఎంపిక చేసిన 20 గ్రామాలలో, కేంద్రం ఎంపిక చేసిన 16 ఇళ్ళలో సర్వే నిర్వహించనున్నారు.అందులో ప్రత్యేకంగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, తడి, పొడి చెత్త నిర్వహణ, గ్రామపంచాయితీలలో సానిటేషన్, పరిశుభ్రత తదితర అంశాలను సర్వే చేయనున్నారు.అలాగే గ్రామ పంచాయితీ భవనం, పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తదితర గ్రామపంచాయితీ అసెట్స్ ని తనిఖీ నిర్వహించనున్నారని అన్నారు.కేంద్రప్రభుత్వ ఏఎంఎస్ బృందం మర్యాద పూర్వకంగా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు/ డిఆర్డిఓ ని కలిసి సర్వే విధానాన్ని వివరించారు.అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు జిల్లా గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం మధు, రాకేష్, రాజు వెంకటనారాయణ,ఎస్బిఎం కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూడాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐఏఎస్.



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాతవార్త,** వెంకటాపురం మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆకస్మిక తనిఖీ చేసి, సామాజిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని రికార్డులను, రిజిస్టర్ లను, గదులను, ఇన్వార్డ్ రోగి వార్డులను పరిశీలించి, డాక్టర్ల సేవలు ఏ విధంగా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు, వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు బాగున్నాయని రోగులు తెలియజేయగా, కలెక్టర్ సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ రూమును పరిశీలించి,మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ పరీక్షలు జ్వరంతో వచ్చే ప్రతి రోగికి పరీక్షించాలని ల్యాబ్ టెక్నీషియన్ కు సూచించారు.సామాజిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఇతర సమస్యలు ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివాజీ, హెడ్ నర్స్ సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్ గురుదేవ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాళ్ల వాగు వతెన వద్ద నిలిచిన రాకపోకలు

ఎస్సై కొప్పుల తిరుపతి



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త** వెంకటాపురం మండలంలోని యాకన్నగూడెం గ్రామ సమీపంలో రాళ్ళవాగు వంతెన నిర్మాణంలో ఉన్నందున తాత్కాలికంగా వేసిన దారి రాళ్లవాగు ఉధృత వలన కొట్టుకొని పోయిందని స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతి తెలిపారు. చర్ల, వెంకటాపురం మధ్య రాకపోకలు నిలిపివేయడం జరిగిందన్నారు. వాహనదారులు గమనించి భద్రాచలం వైపు వెళ్లేవారు ఏటూరునాగారంమణుగూరు మీదుగా వెళ్లవలసిందిగా ప్రకటనలో కోరారు.

## బాధితులను పునరావాసాలకు తరలింపు

మంగపేట జూలై23, ప్రభాత వార్త.



మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఉదయం భారీగా కురిసిన వర్షాల కారణం గా అత్తచెరువు నుండి తూము నీరు వలన గ్రామంలో గల సుమారు 20 ఇళ్లలోకి వరద నీరు చేరిన విషయాన్ని గమనించిన స్థానిక అధికారులు తూము నుండి వచ్చే వరదలు నిలుపుదల చేసి, తూము నుండి వచ్చే వరద కాలువలోకి వెళ్లే విధంగా కాలువలు క్లీనింగ్ చేయించి వర్షం నీరును ఇళ్ళలోకి రాకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తాహసిల్దార్ తోట రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్, మల్లూరులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి సంబంధిత కుటుంబాలను తరలించి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నీటిపారుదల శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## బారీ వర్షాలు నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మత్స్య కారులు వేటకు వెళ్ళరాదు
### ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ



**ప్రభాత వార్త ఏటూరు నాగారం జులై 23 :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,మత్స్యకారులు వేటకు వెళ్లరాదని ఏఎస్పి శివమ ఉపాధ్యాయ తెలిపారు .26వ జూలై వరకు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలియజేయడం జరిగింద నీ,గోదావరి నది ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన మత్స్యకారులు ఎవరు కూడా గోదావరి నది మరియు జంపన్న వాగు లోకి చేపలు పట్టుటకు వెళ్ళకూడదన్నారు .సామాన్య ప్రజానీకం కూడా గోదావరి నది వెంబడి ప్రయాణించరాద నీ, గ్రామాలు ఏవైనా ముంపు గురి అయిన లేదా గ్రామాల్లోకి వరద నీరు వచ్చినట్లయితే ప్రజలు స్థానిక పోలీస్ లకు సమాచార ఇవ్వాలిఅని, వారు మీకు తగిన సహాయం చేయగలరన్నారు వెంకటాపురం నుండి చర్ల వైపు పోవు రహదారి, యాకన్నగూడెం దగ్గర ప్రజా రవాణా కు అంతరాయము ఏర్పడింది . కావున ప్రత్యమ్నాయ మార్గంలో వెళ్ళవలెనని తెలిపారు

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

### యు ఎస్ పి సి నాయకులు పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు.



**ప్రభాతవార్త ఏటూరునాగారం జులై 23 :** ఉపాధ్యాయ విద్యారంగ, సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు లు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ చేపట్టిన మూడు దశల కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపైన బుధవారం రోజున ఏటూరునాగారం తహసీల్దార్ జగదీశ్వర్ కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యం చేస్తుంది అన్నారు.ఉపాధ్యాయులు బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేసి ఈనెల చివరిలోగా పూర్తి చెయ్యాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అదే విధంగా ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలన్నారు.ప్రాథమిక పాఠశాలలకు 5571 పిఎస్ హేచ్ యం పోస్టులు మంజూరు చెయ్యాలి అన్నారు. డి ఎడ్, బిఎడ్.అర్హతలు ఉన్న ప్రతి ఏస్జీటీ పిఎస్ హేచ్.యం ప్రమోషన్ కు అవకాశం కల్పించాలన్నారు.వీటితో పాటు గురుకుల పాఠశాలల టైమ్ టేబుల్ సవరించాలనీ, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## దమ్ము చక్రాలతో రోడ్లపై ట్రాక్టర్ నడిపితే కఠిన చర్యలు తప్పవు :ఎస్.ఐ.అచ్చు కమలాకర్

గోవిందరావుపేట ప్రభాత వార్త.



గోవిందరావుపేటమండల వ్యాప్తంగా సుమారుగా (500) నుంచి (600) ట్రాక్టర్లు ఉన్నాయి. ట్రాక్టర్ యజమానులు దమ్ము చక్రాలతో, రోడ్లపై ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, మండలం లో ఉన్న ట్రాక్టర్ యజమానులకు ఉన్నటు వంటి ట్రాక్టర్లు దమ్ము చక్రాలతో ఎవరైనా ప్రజాధనంతో, చేపట్టిన రోడ్లపై ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దమ్ము చక్రాలతో రోడ్లపై నడపడం వల్ల రోడ్లన్నీ ధ్వంసమై ప్రజాధనం వృధా అవుతుందని తెలిపారు. దమ్ము చక్రాల వలన బురద రోడ్డుపై ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని. దమ్ము చక్రాలకు నీటిలో శుభ్రపరిచి రోడ్ల వస్తే దమ్ము చక్రాలకు పట్టీలు బిగించుకొని రావాలని సూచించారు. లేనియెడల దమ్ము చక్రాలతో రోడ్లపై వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్. ఐ. కమలాకర్ తెలిపారు.. .

## పిడుగుపాటుకు గుర్రై యువకుడు మృతి

### తమ్ముడికి బండి ఇవ్వడానికి వెళ్లి కానరాని లోకాలకు



**ప్రభాత వార్త వాజేడు** తోడ పుట్టిన తమ్ముడికి బండి ఇవ్వడానికి వెళ్లి కానరాని లోకాలకు వెళ్లిన అన్నయ్య వివరలోకి వెళితేపిడుగుపాటుకు గుర్రై యువకుడు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం గ్రామ సమీపంలో జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సుమారు 12 గంటల సమయంలో పేరూరు గ్రామానికి చెందిన తోటపల్లి వేణు (20) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై పేరూరు నుండి ఏటూర్ నాగారం వెళ్తుండగా పెద్ద గొల్లగూడెం గ్రామ శివారులో పిడుగుపాటు గుర్రై అక్కడికక్కడే మృతి చెందారు. ఇది తెలుసుకున్న బంధువులు ప్రమాదానికి గురైన ఆ యువకుడు వైద్యశాలకు తరలించారు అక్కడి వైద్యులు మహేందర్ ఇప్పటికే మృతి చెందారని తెలిపారు దీనితో వాజేడు పోలీసులు ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు చేతికి అందిన కొడుకు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుగా విలపిస్తున్నారు.

## కొండపర్తిని సందర్శించిన సీతక్క, మార్కెట్ చైర్మెన్



**మేడారం ప్రభాతవార్త (జూలై 23)** మండలంలోని కొండపర్తిని మంత్రిసీతక్క, మార్కెట్ చైర్మెన్ రేగకళ్యాణి సందర్శించారు. ఈ గ్రామస్తుడు మేడారం ట్రస్టు బోర్డు చైర్మెన్ అరెం లచ్చుపటేల్ తల్లి బుదవారం మృతిచెందారు ఈ విషయం తెలవగానె సీతక్క, రేగకళ్యాణి, తాడ్వాయి కాంగ్రేసు మండల కమిటినాయకులు సందర్శించి, పరమార్శించారు. పెద్దమనిషి మృతి చెందడం ఆ గ్రామంలొ విషాదచాయలు అలము కున్నాయి. నివాళులు అర్పించి కుటుంబ సబ్యులను పరమార్శించారు. అంతక్రీయలొ పాల్గొనన్నారు. ఆమె వెంట ములుగు పట్టనానికి చెందిన నాయకులు గ్రంథాలయ చైర్మెన్, తదితర నాయకులు ఉన్నారు. తాడ్వాయి కాంగ్రేసు మండల కమిటి నాయకులు కూడహాజరయ్యారు, మండల అద్యక్షుడు బొల్లుదేవెందర్ ముదిరాజ్, పాకసంబయ్య, సిద్దిరెడ్డి పాకరాజెందర్, ఆలేటిజైపాల్ రెడ్డి తదితరులు, ఇంతకాలం కష్టపడి సుఖపడె సమయంలొ మృతిచెందడం బాధాకరమని తెలిపారు కుటుంబానికి పెద్దగా ఉన్నటువంటి తల్లిదండ్రులు ముఖ్యమన్నారు. వాల్ల అనుభవావలను పిల్లలకు సూచనలిస్తు, అభివృద్దిని కోరుకుంటారని తెలిపారు అంతక్రియలకు అన్ని ఏరియల నుంచి హాజరయి నివాళులు అర్పించారు... పరమార్శించిన జిలా ్లప్రసిడెంట్,,!!!!!!!!!!కాంగ్రేసు పార్టిజిల్లా ప్రసిడెంట్ పైడాకుల అశోక్ కొండపర్తిని సందర్శించారు, మేడారం ట్రస్టుబోర్డె చిర్మేన్ లచ్చుపటేల్ తల్లి అనారోగ్యంతొ బుధవారం మృతిచెందింది. ఈవిషయం తెలుసుకుని ఆయన స్వంతగ్రామం కొండపర్తిని సందర్శించి నివాళులు అర్పించారు. తమప్రగాడ సానుబూతిని తెలిపారు. లచ్చుపటేల్ తల్లిమృతిచెందడం బాదకరమన్నారు. కుటుంబసబ్యులను పరమార్శించారు.ఆయన వెంట బొల్లు దేవెంంర్ గంటసాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏటూరునాగారం వార్త

## గిరిజన సంక్షేమ హాస్టల్ ను ఐటీడీఏ పీవో తనిఖీ..



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,** వెంకటాపురం మండలం లోని అలుబాక ప్రాంతాన్ని డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమంతో కలిసి ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను, ఎస్టీ బాలుర హాస్టల్‌ను పరిశీలించారుకిచెన్ షెడ్, కిటికీ మెష్, ముళ్ల తీగ ఫెన్సింగ్ విరిగిపోవడం, ప్రధాన రహదారి నుండి సిసి అప్రోచ్, జిపిఎస్, ఎస్టిబిహెచ్ అలుబాక రెండింటికీ పాత్రల అవసరాలు, డిడి కార్యాలయం ద్వారా అదనపు ఉపాధ్యాయుల పని ఏర్పాట్లు, ప్రాథమిక పాఠశాల ప్రాధాన్యతా ప్రాతిపదికన అదనంగా 1 గది,అదనపు టాయిలెట్ మంజూరు చేశారు.ఉపాధ్యాయుల సమావేశం కోసం పిఎంఆర్సి భవనం మరమ్మత్తు,ఇతర సమస్యల పరిష్కారానికి అనుమతులు ఇచ్చారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అవసరం అయితే తప్ప బయటకు రావొద్దు
### వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబుబూరుగుపేట
### మారేడుగొండ చెరువు పరిశీలన





ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు సూచించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండలంలోని బూరుగుపేట మారేడుగొండ చెరువును పరిశీలించారు. అదేవిదంగా మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో సైతం పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. అవసరం అయితే తప్ప ప్రజలు ఇంట్లో నుండి బయటకు రావొద్దని సూచించారు. వర్షం కురుస్తున్న సమయంలో ముఖ్యంగా చెట్లు, విద్యుత్ స్థంభాల కింద ఉండకూడదని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏదైనా సమస్య ఉత్పన్నం అయితే రెవిన్యూ సిబ్బంది నంబర్ 9618012140, 9989557547 కి సంప్రదించగలరని తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేశామని, తమ సిబ్బంది సైతం నిత్యం గ్రామాల్లో పర్యటిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంట ఆర్ఐ విజేందర్, తదితరులు ఉన్నారు.

# కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమంతంగా ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. పొంగుతున్న వాగులు, చెరువులు, నదిలోకి వెళ్ళొద్దని తెలిపారు. సెల్ఫీలు, రీల్స్ చేయడానికి వెళ్ళొద్దని పటిష్ట పర్యవేక్షణ చేయాలని అనుమతి లేదని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. వర్షంలో విద్యుత్ సబ్ స్టేషన్లు, సెల్ టవర్లు, చెట్ల కింద నిలబడరాదని విద్యుత్ ప్రమాదం జరిగే ఆవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో విద్యుత్ స్తంభాలు, స్టే వైర్ల తదితర వాటిని తాకరాదని హెచ్చరించారు. వర్షాల కారణంగా చెట్లు కొమ్మలు, వాహనాలు, భవనాలపై విద్యుత్ తీగలు పడే ప్రమాదం ఉండడంతో అలాంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రైనేజీ, నాలాలు పొంగిపొర్లే ప్రాంతాలు, వరద పారుతున్న సందర్భాలలో పిల్లలను వెళ్లకుండా నియంత్రణ చేయాలని, తగు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. వాగులు, వంకలు, చెరువుల వద్దకు పిల్లలు, పెద్దలు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. పశిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్నవారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సహాయం కోసం లేదా ఏదైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9030632608కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు పిడుగు పడే సమయాల్లో జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కారుమబ్బులు కమ్ముకుని, భారీ శబ్దాలు, కళ్ల మిరుమిట్లు గొలిపే మెరుపులు, శబ్దాలు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పిడుగుపాటుకు ప్రజలు, పశువులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉండే వారు పిడుగు పాటుకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలు పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని , ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక కుండా ఇంటిపట్టునే ఉండాలని తెలిపారు.



**పిడుగుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని, లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదని తెలిపారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదన్నారు. పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదని, భూమి మీద అరికాళ్ల పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలని అన్నారు. పిడుగులు పడినప్పుడు విద్యుత్ ప్రభావం ఎక్కువగా పడే అవకాశం ఉంటుంది కాబట్టిముడుచుకుని కూర్చోవాలన్నారు. మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుందని వివరించారు. స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలని, షవర్ స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదని, ఇంటి తలుపులు, కిటికీలను మూసి ఉంచాలన్నారు. ఎక్కువగా పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే కార్మికులు , నీటి గొట్టాలు బిగించే సిబ్బంది, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని జాగ్రత్తలు పాటించి ప్రాణాపాయం నుండి బయట పడాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.

## మెరుగైన వైద్యం కోసమే పల్లె దవాఖానాల ఏర్పాటు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రేగొండలో పల్లె దవాఖాన ప్రారంభోత్సవం**

రేగొండ జూలై 23 ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పల్లెల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఎం నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. నియోజకవర్గంలోని పల్లెల్లో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఇన్చార్జ్ డాక్టర్ శ్రీదేవి మేడం, మెడికల్ ఆఫీసర్ హిమబిందు, సూపర్వైజర్లు రాము, సుధా, వినోదలక్ష్మీ ్మ, ఏఎన్ఎం యాదలక్ష్మి ్మ, ఆశా వర్కర్స్ సుభద్ర, స్వప్న, రజిత, ఇందిరాదేవి, హసీనా, కోమల, పవిత్ర, జరీనా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, నాయకులు మ్యకల బిక్షపతి, మోడెం ఉమేష్ గౌడ్, పున్నాం రవి, పట్టేం శంకర్, మైస బిక్షపతి, గండి తిరుపతి, మైస సంజీవ్, కోలేపాక సాంబయ్య, రొంటాల సదయ్య, జంగేటి సుధాకర్, ఎండి శబీర్, పొన్నగంటి వీరబ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని సూచించారు..... అత్యవసర సమయంలో డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712658129 నంబర్ ను సంప్రదించాలని అన్నారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న మరో 3 రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, చెరువులు, కుంటలను గోదావరి, ప్రాణహిత నదులను చూడడానికి వెళ్లకూడదని, వెళితే ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 58129 ను సంప్రదించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావం ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్పీ తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు కింది సూచనలు పాటించాలని ఎస్పీ కోరారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదన్నారు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదన్నారు. రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలన్నారు. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకూడదన్నారు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదన్నారు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదన్నారు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదన్నారు.



## ఏఈవోలకు, కృషి సఖిలకు సహజ వ్యవసాయంపై శిక్షణ

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై23,ప్రభాతవార్త:




జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు, కృషి సఖిలకు సహజ వ్యవసాయంపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలోని రైతువేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు, సహజ వ్యవసాయ పద్ధతులు, కృషి సఖి విధి విధానాలు, బయో ఇన్పుట్ వనరుల కేంద్రం ఏర్పాటు, నేల ప్రాముఖ్యత, అనేక అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్.ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ నాగరాజు, ఏడిఎ టెక్నికల్ మురళి, టెక్నికల్ వ్యవసాయ అధికారి జావిద్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, రైతు మాస్టర్ ట్రైనర్ జైపాల్‌రెడ్డి, 15క్లస్టర్ల ఎఈవోలు, 15క్లస్టర్ల కృషి సఖిలు పాల్గొన్నారు.



# మత్తడి దుంకుతున్న బయ్యారం పెద్దచెరువు

బయ్యారం,జూలై23,ప్రభాతవార్త:

మండలంలోని కాకతీయుల కాలంనాటి బయ్యారం పెద్దచెరువు బుధవారం మత్తడి దుంకుతుంది. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో పందిపంపులవాగు, మసివాగు, కొంగరవాగులు ఉధృతంగా ప్రవహించడంతో పెద్దచెరువులో నీటి సామర్థ్యం 16.5 అడుగులకు చేరి అలుగుపై నుండి నీరు పారింది. మంగళవారం ఒక్కరోజు వచ్చిన వర్షంతో 4.5అడుగులకు చేరి మొత్తం 16.5అడుగుల నీటి సామర్థ్యంతో బయ్యారం చెరువు నిండుకుండలా ఉంది. దీంతో మండలంలోని రైతులు తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ**

**దేశాయిపేట ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యుఎంసి పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట ఎస్సీ కాలనీ ప్రాంతంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్థానిక కార్పొరేటర్ కావేటి కవితలతో కలిసి ఇళ్ల నిర్మాణ పనులను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ప్రజలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ అధికారులతో కలిసి దేశాయిపేట ఎస్సీ కాలనీలో కలియ తిరుగుతూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని, నియోజకవర్గానికి 3500 ఇల్లు మొదటి విడతలో మంజూరయ్యాయని, రెండో విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులను ఏమాత్రం ఆలస్యం చేయడం లేదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన



అర్హులకు అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మధ్య దళారుల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తున్నదని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిస్థితిని 10 లక్షల రూపాయలకు పెంపు, కొత్త రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి కల ఇందిరమ్మ ఇల్లు సొంతమయ్యేలా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడుదల రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల వల్లే ప్రజలు ఆశీర్వదించడం వల్ల ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని, తూర్పు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తూ అన్ని డివిజన్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న షాదిఖానను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, తూర్పు లోని 5 మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ ద్వారా ఐదు బస్సులను అద్దెపై నిర్వహించుకొనుటకు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెనుకబడిన తరగతుల వారికి కమ్యూనిటీ హాల్ లకు బదులు మ్యారేజ్ హాల్ లను నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి స్వైసుకోవాలని, పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు చెల్లింపులు జరుపుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళ సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రుణం ఇప్పించడం జరుగుతుందన్నారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకునేలా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో మధ్య దళారుల సమయం లేకుండా చూడాలని, అలాంటి దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శుభం, కార్పొరేటర్ బసవరాజు కుమార్ బల్దియా ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళల్లో సాధికారత

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**

*వరంగల్ బ్యూరో ,23 జూలై, ప్రభాత వార్త*

మహాలక్ష్మి ౖ పథకంతో మహిళలకు సాధికారచేకూరుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి ౖ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించిన సంబరాల్లో మంత్రి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై, నగరమేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ భాజ్పాయిలతో కలిసి కేక్ కట్ చేశారు. మహాలక్ష్మి ౖ తో మహిళా సాధికారతపై విద్యార్థులకు, మహిళలకు నిర్వహించిన వ్యాసరచన, రంగోలి పోటీలలోగెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్ లో మహిళా స్వయం సహాయక సంఘాలచే ఏర్పాటుచేసిన వివిధ రకాల ఉత్పత్తుల స్టాల్స్ ను మంత్రి, మేయర్, కలెక్టర్లు



పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మహాలక్ష్మి ౖ పథకంతో ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు కనబడుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల మహిళలకు అసలైన గౌరవం దక్కుతున్నదన్నారు. మహాలక్ష్మి ౖ పథకాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు 15.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 690 కోట్ల రూపాయలు ఆదా చేసుకోగా, వరంగల్ జిల్లాలో 4.54 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి సుమారు190 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా సెర్ప్ ఆధ్వర్యంలో ఆర్టీసీ లో అద్దెపై నిర్వహించుటకు మహిళా సంఘాలకు బస్సు తాళాలు మంత్రి అందజేశారు. ఆర్టీసీ బస్టాండ్లలో మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుటకు స్టాల్స్ కేటాయించాలని అధికారులను సూచించారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల దేవదాయ శాఖకు అదనంగా 176 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల స్వాలంబనే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటుచేసి మహిళలకు శిక్షణ ఇప్పించి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్లో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని కోరారు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ అనిల్, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, డిపో మేనేజర్, ధరమ్ సింగ్, తహసిల్దార్ ఇక్బాల్ మెప్మా డి ఎం సి రేణుక, టీఎంసీ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, మహిళలు ప్రయాణికులు




## మాజీ సర్పంచ్ మాటలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

*నడికూడ, జులై 23,ప్రభాతవార్త :*

వివిధ పత్రికల్లో వచ్చిన నడికూడ మాజీ సర్పంచ్ రవీందర్ రావు స్టేట్మెంట్ పై కాంగ్రెస్ నాయకులు స్పందించారు. నడికుడ మండల కేంద్రం నుండి గొల్లపల్లి కు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు నిర్మాణంపై మాజీ సర్పంచ్ రవీందర్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే సహకారంతో అధికారులకు ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించగా అపుడే మంజూరు కావడం జరిగిందని ఎన్నికల కోడ్ వలన శంకుస్థాపన కాలేదని, అలాగే మండలం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు గత ప్రభుత్వంలో చేపట్టడం జరిగిందని మాజీ సర్పంచ్ పేర్కొనగా అయన మాటలపై నడికూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు కొందరు ఖండించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మలహాల్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండలాన్ని ఎడారి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంలో గొల్లపల్లి బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంటే టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిందని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. నడికూడలో మాజీ సర్పంచ్ హయాంలో రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇప్పించకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

## క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరు మెరుగుపడాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సంక్షేమ పథకాల అమలులో జిల్లా పురోగతి సాధించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, పాఠశాల, హాస్టల్ల సందర్శన పైన నివేదిక సమర్పణ, భూభారతి దరఖాస్తులు, వనమహోత్సవం, వర్షాలు తదితర అంశాల పైన అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సంబంధిత అధికారులతో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయ్యేలా అధికారులు క్షేత్ర స్థాయిలో మానటరింగ్ చేయాలాన్నారు. దశల వారీగా పూర్తవుతున్న ఇళ్లకు సంబందించిన లబ్ధిదారులకు నిర్ణీత గడువులోగా డబ్బులు జమఅయ్యేలా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్, హాస్టల్‌లను విద్యా సంవత్సరం ముగిసేవరకు తనిఖీలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతీవారం సందర్శించి వసతుల మీద నివేదికలను సమర్పించాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయాలనీ, వారి అభ్యాసన సామర్థ్యలను కూడా చెక్ చేయాలన్నారు. శానిటేషన్ నిర్వహణ పక్కగా ఉండేలా చూడాలన్నారు. రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కారించాలన్నారు. వర్షాలు ప్రారంభం అయిన నేపథ్యంలో ఫిట్టింగ్ ప్రారంభించాలన్నారు. ప్రత్యేక దృష్టి పెట్టాలని, వచ్చే వారం రివ్యూ మీటింగ్ కి ప్రగతి కనపడాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్ లక్ష్యాన్ని ప్రతీ గ్రామం వారీగా పూర్తి కావాలన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని శానిటేషన్ పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ఆగష్టు 1నుండి 12 వరకు స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణాల కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యి లక్ష్యాన్ని పూర్తి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ మాధురి షా, ఆర్డీవోలు, డిఆర్‌డిఏ పీడీ, తహసీల్దార్‌లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.



# ప్రగతిబాటలో పయనిస్తున్న ఆర్టీసీ

**- ఆర్టీసీపై నమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఆర్టీసీని బలోపేతం చేయడమే కాక నమ్మకాన్ని పెంచినట్లు అయ్యిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. బుధవారం జనగామ బస్టాండ్‌లో మహాలక్ష్మీ పథకంతో విజయవంతంగా ఆర్టీసీసంస్థ ప్రగతి బాటలో పయనిస్తున్నందున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ ఒక్క జనగామడిపోలో 2.26కోట్ల మహిళలు ప్రయాణించి 108.96కోట్లు ఆర్టీసీ ప్రగతి సాధించినట్లు తెలియజేశారు. ఆర్టీసీకి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఎనలేనిదని, మహిళలు ఎక్కని బస్సు లేదన్నారు. బస్సుల ద్వారా ఆదాయం సమకూరడంతో మహిళా సంఘాలు బస్‌లను కొనుగోలు చేసి తద్వారా లబ్ధి పొందడమేకాక ఆ బస్సులకు యజమానులుగా మారారన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు సాధికారిత దిశగా కొనసాగటం ఇది ఒక తార్కాణంగా పేర్కొన్నారు. అనంతరంఏఎస్‌పి పండేరి చేతన్ నితిన్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ



లాభాల బాటల పయనించడం సంతోషకరంగా ఉందన్నారు. అందుకు మహాలక్ష్మీ పథకమే కారణంగా తెలియజేశారు. బస్టాండ్‌లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ వస్తువులను జాగ్రత్తపరుచుకోవాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రయాణికులకు మరింత భద్రత కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి ఆర్టీసీ ప్రగతిని తెలియజేస్తూ ఒకప్పుడు 36వేల మంది ప్రయాణించే ఈ ప్రాంతం 56వేల మంది ప్రయాణికులతో 66శాతం మహిళలతోనే ప్రయాణాలు కొనసాగుతున్నట్లు వివరించారు. 97 ఆర్టీసీ డిపోలకు సంబంధించిన 341బస్ స్టేషన్లలో ఈ వేడుకలు నిర్వహించుకుంటున్నట్లు తెలియజేశారు. ఆర్టీసీ సంస్థ ప్రగతి బాటలో పరుగులు పెడుతున్నదని అందుకు ఆర్టీసీ ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిది అన్నారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో



ఆర్థికంగా లబ్ధి పొందుతున్న మహిళ ఉద్యోగులు మండల విద్యాశాఖ అధికారి కళావతి ఉపాధ్యాయురాలు స్వరూప స్పందిస్తూ జనగామ ప్రాంతం జనసాంద్రత గల ప్రాంతమని, ఆర్టీసీ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడంలో విజయవంతం సాధించిందన్నారు. ప్రతినెల ఆర్థికభారం తగ్గడంతో కుటుంబాలు ఆనందంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వలన ప్రగతిబాటలో దూసుకుపోతుండడం తో ఏర్పాటు చేసిన పోటీలలో పలువురు విద్యార్థులు పాల్గొని వ్యాసరచన పోటీలలో గెలుపొందగా జిల్లా కలెక్టర్ శాలువాల తో సన్మానించి ప్రత్యేక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పి పండేరి నితిన్ చేతన్, డిఆర్డిఓ అదనపు పిడి నూరుద్దీన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మమత, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, ఉచిత మహిళ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికి ఆరోగ్యపరీక్షలు నిర్వహించాలి

**-వేడీగా ఉన్న ఆహారాన్ని విద్యార్థులకు ఇవ్వాలి**

**- ఆర్‌బీఎస్‌కె టీమ్‌కు జేసీ ఆదేశాలు**

*జనగామ టౌన్, జూలై 23 ప్రభాతవార్త :*

బాలికలకు తప్పనిసరిగా వైద్యపరీక్షలు నిర్వహించాలని అందుకు సంబంధంచిన నివేదికను అందజేయాలని ఆర్‌బీఎస్‌కె టీమ్‌ను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం జనగామ మండలం చౌడారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వ బాలికల మోడల్‌స్కూల్‌ను, మరిగడి ప్రాథమిక వైద్యసబ్‌సెంటర్‌ను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్రీయ బాల్ స్వస్తియ కార్యక్రమం క్రింద విద్యార్థులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను స్వయంగా



దగ్గరుండి పర్యవేక్షించారు. బాలికలకు తప్పనిసరిగా వైద్య పరీక్షల నిర్వహించాలని, అందుకు సంబంధించిన నివేదికను అందజేయాలన్నారు. ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదు అన్నారు. అందుకు కావాల్సిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మందుల స్టాక్‌రిజిస్టర్‌ను పరిశీలించారు. అదేవిధంగా వైద్యపరీక్షలు చేసిన విద్యార్థులసంఖ్యను కూడా అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఉపాధ్యాయులు విద్యార్థినులకు వేడిచేసి చల్లార్చిన త్రాగునీరును ఇవ్వాలన్నారు. తాజాగా వండిన ఆహారాన్ని బాలికలకు అందజేయాలన్నారు. అందుకు పరిశుభ్రమైన వంట సామాగ్రి ఏర్పాటు చేసుకొని స్వచ్ఛమైన నాణ్యతగల వస్తువులను తెప్పించుకుంటూ, తాజా కూరగాయలను వినియోగించాలన్నారు. అదేవిధంగాఅధికారులు తనిఖీలు చేపట్టాలని రోజువారీగా నివేదికలు అందించాలన్నారు. అదనపు కలెక్టర్‌వెంట ఎంపీడీవో సంపత్‌కుమార్, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్, ఆర్బిఎస్కె డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**- యూరియా కొరత సృష్టిస్తే కఠినచర్యలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*రఘునాథపల్లి, జూలై 23 ప్రభాతవార్త :*

జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరంగా కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. బుధవారం మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల, పీహెచ్ సి, ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా సందర్శించారు. జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ హాజరైన టీచర్ల వివరాలను, రిజిస్టర్, అలాగే మధ్యాహ్న భోజనంకు సంబందించిన రిజిస్టర్‌లని పరిశీలించారు క్లాస్‌రూంలకు వెళ్లి విద్యార్థులతో పలు అంశాలపైన మాట్లాడారు. అందరికి యూనిఫామ్స్, నోట్ బుక్స్ వచ్చాయా, మధ్యాహ్న భోజనం బాగుంటుందా, మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని, అలాగే ఫుడ్ కమిటీలో ఉన్న విద్యార్థులు ప్రత్యేకంగా భోజనం నాణ్యత గురించి అడిగారు. కూరగాయలను, కిరాణం సామాగ్రి ని ఎప్పటికప్పుడు చెక్



చేయాలన్నారు. 10వ తరగతిలోహైఎస్ట్ మార్క్‌లు వచ్చేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులు వీక్ ఉన్న సబ్జెక్ట్‌లను ఉపాధ్యాయులు రివిజన్ చేయాలన్నారు. మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించారు. పరిశుభ్రమైన నీటితోనే వంట చేయాలని, తాజా కూరగాయలను మాత్రమే ఉప యోగించాలని తెలిపారు. పీహెచ్‌సీని సందర్శించి అధికారుల అటెండెన్స్ రిజిస్టర్, ఓపీ, టీబీ ముక్తా భారత్ అభియాన్, గర్భిణీల నమోదు కు సంబందించిన రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు అన్ని అంశాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు చేయాలనీ, అందులోను నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలన్నారు. వెంకటేశ్వర, లక్ష్మీఫర్టిలైజర్ షాప్‌లను కలెక్టర్



ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాప్‌ముందు పెట్టిన యూరియా నిల్వల బోర్డును కలెక్టర్ ముందుగా పరిశీలించి ఆ తర్వాత ఇప్పటివరకు ఎంతమంది రైతులకు యూరియా అమ్మారు? ఏ విధంగా అమ్మకాల ప్రక్రియ జరుగుతుంది, వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారని షాప్ యాజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. ోదాంలో ఉన్న స్థాక్‌ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఎలాంటి యూరియా కొరత లేదని, అనవసరంగా కొరత సృష్టిస్తే ఉపేక్షించేది లేదన్నారు. పక్కాగా అమ్మకాలు జరగాలని, ఏ రైతుకు ఎంత అమ్ముతున్నారో వారి ఫోన్ నెంబర్‌తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, మండల తహసిల్దార్ ఎంపీడీవో, మెడికల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు



*జనగామ టౌన్, జూలై 23 ప్రభాతవార్త :*

బస్టాండ్ చౌరస్తాలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువనాయకులు అందరుకలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, పార్లమెంట్‌లో దేశంలోనే హాజరు శాతాన్ని కలిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తన గళాన్ని బలంగా వినిపించే నాయకుడు అని కొనియాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను వారికి గుర్తింపుఇచ్చి వారిసమస్యలను పరిష్కరించడంలో ముందుంటారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సర్వల నర్సింగ్‌రావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కంచ రాములు, మాజీ కౌన్సిలర్ గంగరబోయిన మల్లేష్, మాజీ ఎంపీటీసీ దూడలసిద్దయ్యగౌడ్, ఎస్సీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు గణిపాక మహేందర్, నీల రమేష్, కాముని శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కాముని జయ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి కుమార్, డీసీసీ కార్యదర్శి చిర్రహన్మంత రెడ్డి, గొలుసుల దుర్గేష్, జాయ మల్లేష్, మచ్చప్రవీణ్, పర్వతాలు, బచన్నపేట మండల నాయకులు నల్ల మహేందర్, తోటపల్లి రాజి రెడ్డి, జినుకల రాజు, నరేష్, వెంకటేష్, ఎద్దు హరీష్, సమ్మయ్య, అండాలు, లింగాల రాజేందర్‌రెడ్డి, లింగాల వెంకట్ రెడ్డి, కురాకుల రవి, మట్టి బాలరాజు, దేవస్థాన డైరెక్టర్లు రామకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

# నేషనల్ నెట్ బాల్ ఛాంపియన్షిప్‌లో సత్తాచాటిన విద్యార్థినిలు



*జనగామ టౌన్, జూలై 23 ప్రభాతవార్త :*

నేషనల్ నెట్‌బాల్ ఛాంపియన్షిప్‌లో సత్తాచాటిన జనగామ విద్యార్థినిలను బుధవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అభినందించారు. తమిళనాడులో ఈనెల 17 నుండి 20వరకు జరిగిన సౌత్ జోన్ నేషనల్ నెట్‌బాల్ ఛాంపియన్షిప్ పోటీలో తెలంగాణ జట్టు టైటిల్స్ సొంతం చేసుకొని సత్తా చాటారు. అందులో ఐదుగురు క్రీడాకారిణిలు జోషిత సునయన, అర్చన, వైష్ణవి, శ్రుత కీర్తి, అక్షయ మన జనగామ జిల్లాకు చెందిన వారు కావడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను అభినందిం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ్లా యువజన క్రీడా అధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న, కోచ్ రవికుమార్ పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీచేసిన తహసిల్దార్

*బచ్చన్నపేట, జూలై 23 ప్రభాతవార్త :*

తహసిల్దార్ రామనుజాచారి కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలలో తహశీల్దార్ పాఠశాల పనితీరు, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల భోజన సరఫరా ఇతర సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటగది, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. విద్యార్థులకు సరైన సమయంలో, నాణ్యమైన భోజనం అందుతుందా అని, ఆహార పదార్థాలు, వంటగది పరిశుభ్రతను కూడా గమనించారు. విద్యార్థుల హాజరు శాతం, వారి చదువుల గురించి ఆరా తీశారు. మంచినీటి వసతి, లైబ్రరీ, ఆటస్థలం వంటి సౌకర్యాలు ఎలా ఉన్నాయని పరిశీలించారు. పాఠశాలలో మొత్తం ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వంశీకృష్ణ, ప్రిన్సిపాల్ గీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త

పట్టణంలోని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్‌విజయవంతమైనట్లు పలు విద్యార్థి సంఘాలు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, 23న తలపెట్టిన విద్యార్థులతో రాస్తారోకో నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి ప్రార్థసారథి పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు నరేష్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోవడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందని, కేసీఆర్‌ను గద్దె దించే పోరాటాల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు




ప్రధాన పాత్ర పోషించాయని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మేము చేయమని పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తామని అధికారంలోకి వ్చిన ఈ రేవంత్‌రెడ్డి రెండు సంవత్సరాలు కావొస్తున్న కూడా ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడదల చేయకపోగా కనీసం విద్యరంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక సమీక్ష నిర్వహించకుండా ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతిలిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలకు తెరలేపుతు న్నారన్నారు. ఇప్పటికైనా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పైస గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాలక పవన్, వరుణ్, బానోతు స్టాలిన్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్, క్రాంతి, ప్రవళిక, కళ్యాణి, శ్వేత, రజిని, నాగేంద్రమ్మ, గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### -యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిళిచర్ల సందీప్

నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త



అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిళిచర్ల సందీప్ అన్నారు. బుధవారం ఛలో సెక్రటరియట్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న సందర్భంలో తెల్లవారుజామున మూడు గంటలకు విద్యార్థి నాయకుడు మొగిళిచర్ల సందీప్ ప్రివెంట్ కస్టడీ తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని కొత్త మండలాల్లో కేజీబీవీ హాస్టల్స్ నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజు నియంత్రణ తీసుకురావాలని, యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో మహాలక్ష్మి సంబరాలు

నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో బస్టాండ్ ఆవరణంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల ప్రయాణ చార్జీలను ఆధాచేసుకున్న సందర్భంగా మహాలక్ష్మి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ జీ.సంధ్యారాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో పీ.ఉమారాణి పాల్గొని బెస్ట్ ఉమెన్ ప్యాసెంజర్‌లు గౌతమి, స్వప్న, స్రవంతిలను శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అనంతరం మహాలక్ష్మి ఫ్రీ ట్రావల్ మహిళా సాధికారత అనే అంశం మీద వ్యాసరచన రాసిన విజేతలు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు హెప్సిబా, రియాజ్ సుల్తానా, గీతాంజలి డీజీ స్కూల్ విద్యార్థినులు స్నితిక, నంధితలను బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ నర్సంపేట డిపో ఉద్యోగుల సహకారంలో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం విజయవంతంగా నడుస్తుందని మహిళా ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, మెప్మా ఎడీఎమ్‌సీ వహీదా, డీపీఎంలు అనిల్, శంకర్, డీఆర్‌డీఏ డ్రిస్టిక్ ఆఫీసర్ రేవతి, అన్ని మండలాల మహిళా పొదుపు సంఘాల అధ్యక్షులు అథితులుగా డిపో సూపరెండెంట్ రంజిత్, సూపర్‌వైజర్లు, ఆఫీస్ స్టాఫ్, డిపో ఉద్యోగులు, అన్ని మండలాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొని ఆటపాటలతో నృత్యాలు చేసి సంబరాలు చేసుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నెక్కొండ, జూలై 23, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిలు అన్నారు. నెక్కొండ మండలంలోని పెద్దకోర్పోలు గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని అన్నారు. అర్హులందరికి ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని అందించే ద్యేయంగా పెద్దకోర్పోలు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఎద్దకోర్పోలు గైలక్ష్మణ్, మండల కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు భీమన్న, వెంకట్‌తండా అధ్యక్షుడు కిషన్, బొడ్డుపల్లి యాదగిరి, పడాల రవి, పడాల రాజు, మెండే రవి, మెండే కుమారస్వామి, బిర్రు కమల్, మట్టె వెంకటయ్య, మండే వీరస్వామి, గై సాంబయ్య, రాములు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గోరింటాకు సంబరాలు

నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త




పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్ అధ్యక్షతన వహించగా ప్రత్యేక అథిలుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నర్సంపేట, ప్రిన్సిపాల్ సువర్ణ హాజరయ్యారు. ఉత్సవాన్ని ఉద్దేశించి ప్రొఫేసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ గోరింటాకులో శాస్త్రీయతతో పాటు సృజనాత్మకత కూడా ఇమిడి ఉంటాయని అన్ని మతాల మహిళలు గోరింటాకును ఇష్టపడతారని, ఆషాడంలో గోరింటాకును ప్రతి మహిళా పెట్టుకుంటారని హిందు సాంప్రదాయంలో గోరింటాకును గౌరీదేవి ప్రతిరూపంగా భావిస్తారని కొన్ని పురాణ గాథలు ఉన్నాయని, దీంతో పాటు విద్యార్థుల యొక్క సృజనాత్మకతను బయటికి తీయడానికి ఇలాంటి సంబరాలు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త ఎస్.రజిత, సభ్యులు డా.గాయత్రి, ఆర్.రుద్రాణి, డా.సంధ్య, మాధవి, డా.గ్లోరి, డా.లక్ష్మి, దివ్య, స్టాఫ్ సెక్రటరీ రహీముద్దీన్, ఎస్.కమలాకర్, డా.సోమయ్య, డా.రాంబాబు, డా.రాజీరు, వీరన్న, రమేష్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తాచాటాలి

చెన్నారావుపేట, జూలై 23, ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు జలగం రంజిత్ అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. కాగా గ్రామస్థాయి నుండి కార్యకర్తలు నాయకులంతా ఐక్యంగా ఉండి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యుడు దుంకదువ్వ రంజిత్, మండల ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్, కీసరి సాంబరాజు, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు

నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త



మృతురాలి కుటుంబాన్ని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ బుధవారం పరామర్శించారు. పట్టణానికి చెందిన 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డమీది తిరుమల్ తల్లి గడ్డమీది లక్ష్మి మృతిచెందగా మృతదేహంపై పూలమాల వేసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్; నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్‌ల మిల్లులలో పేలుల్లు... దెబ్బతింటున్న సమీప గృహాలు

చెన్నారావుపేట, జూలై 23, ప్రభాతవార్త



క్రషర్ మిల్లులో బాంబులు పేల్చడం వల్ల తమ ఇండ్లు దెబ్బ తింటున్నాయని మండలంలోని అక్కల్‌చెడ గ్రామ పరిధిలోని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సమీపంలో ఉన్నటువంటి క్రషర్‌మిల్లులో అధికంగా బాంబాబులు పేలుస్తున్నారన్నారు. దీంతో సమీపంలోని రామ్‌సింగ్‌తండా, లచ్చినాయక్‌తండా, తేజావత్‌తండా, హర్యతండాల్లో పలు ఇండ్లకు బీటలు వారుతున్నాయన్నారు. దీంతో మంగళవారం రాత్రి ఉమ్లాకు చెందిన ఇంటి ప్రహారి గోడ కూలిపోయిందన్నారు. దీనిపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వరం

## ఎమ్మెల్యే జిఎస్ఆర్

<u>భూపాలపల్లి, జూలై 23, ప్రభాతవార్త</u>

మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వరమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం సాయంత్రం భూపాలపల్లి బస్టాండ్ లో డిపో మేనేజర్ ఇందూ అధ్యక్షతన నిర్వహించిన మహాలక్ష్మీ పథకం సంబురాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకమని ఎమ్మెల్యే అన్నారు. ఆర్టీసీ బస్సులల్లో ఇప్పటి వరకు మహిళలకు 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణ విలువ రూ.6700 కోట్లుగా నమోద్దైందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఉచిత బస్సు పథకం కోసం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి నిధులు విడుదల చేస్తోందన్నారు. ఒక్క మన భూపాలపల్లి



డిపోలోనే 1,44,72,000 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని,ఆర్టీసీకి మహాలక్ష్మీ ఆదాయం రూ.73,83,43,000 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మహిళలకు ప్రయాణ భద్రత, ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ సనోతోపేతమైన చొరవ వల్ల మహిళలు ఉచిత ప్రయాణం చేస్తూ చార్జీల డబ్బులు కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తున్నారని, దీని వల్ల ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఉచిత ప్రయాణం వల్ల అవసరమైన ప్రదేశాలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణిస్తున్నారన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా తీసుకున్న కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మహాలక్ష్మి బస్సుతో మీ ప్రయాణం ఆనందదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భూపాలపల్లి నుండి దూదేకులపల్లి గ్రామానికి వయా కమలాపూర్, రాంపూర్, గొల్లబుద్దారం మీదుగా బస్సు సర్వీసును ఆర్టీసీ డీఎంతో కలిసి ప్రారంభించారు. అనంతరం బస్సులో బాంబులగడ్డ వరకు ఆర్టీసీ డీఎం ఇందూ, జిల్లా ఆర్టీఐ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రయాణం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.!!

# ఘనంగా బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

## గనుల వద్ద జండా ఆవిష్కరణలు

<u>భూపాలపల్లి, జూలై 23, ప్రభాతవార్త</u>



భారతీయ మజ్దూర్ సంఘ బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు భూపాలపల్లి కోల్ బెల్ట్ ప్రాంతంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని ఘనులు డిపార్ట్మెంట్ల వద్ద బిఎమ్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో ప్రముఖ కార్మిక సంఘముగా బిఎంఎస్ నిలిచిందని 1955లో భూపాల్ నగరంలో స్థాపించబడిన బిఎంఎస్ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం వారి సంక్షేమానికి పాటు పడుతుందని అన్నారు. కార్మిక రంగంలో దేశం కోసం పనిచేసే సంఘం కేవలం బి ఎం ఎస్ మాత్రమేనని ఏడు దశాబ్దాల నిబద్ధత పోరాటం అకుంఠిత దీక్షతో కార్మిక లోకానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గత 70 ఏళ్ల కాలంలో దేశంలోని కార్మిక వర్గ ప్రయోజనాల కోసం విస్తృతమైన పోరాటాలు చేపట్టి అనేకమైన హక్కులను సాధించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కార్మిక వర్గం బిఎంఎస్ పట్ల సానుకూలంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీకే 1గనిలో పొట్టి శ్రీరాములు, ఓరం లక్ష్మణ్, కె భాస్కర్ కేటీకే ఓ సి టు లో నాగుల రాజయ్య, ఉరవకొండ రవీందర్ సర్దార్, కేటీకే ఐదవ గనిలో రాజు మని రమేష్, కొత్తూరు మల్లేష్ సమ్మయ్య ,కేటీకె ఆరవ గనిలో పునీత్, రాసి కట్ల నర్సింగరావు, పాండాల మల్లేష్, బత్తుల స్వామి, అన్నం శ్రీనివాస్, కడప రాజు, శీలం రాజు, డి నారాయణ, కడారి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## - కరకగూడెం ఎస్సై పి వి ఎన్ రావు

<u>కరకగూడెం,ప్రభాత వార్త:</u>

వాతావరణ శాఖ సమాచారం ప్రకారం మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, సుదూర ప్రాంత ప్రయాణాలు చేయరాదని, ప్రజలు ప్రయాణించే మార్గంలో వాగులు వంకలు దాట రాదని, గ్రామీణ ప్రాంతంలోని మట్టి గోడల ఇల్లు, పాకలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కరకగూడెం ఎస్సై పి వి ఎన్ రావు కోరారు. మండల ప్రజలందరూ అధికారులు సమైక్యంగా పనిచేసి ఎటువంటి నష్టం కలగకుండా తమ వంతు బాధ్యతలు

# విద్య సంస్థల బంద్ విజయవంతం

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో

## అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన

<u>భూపాలపల్లి, జూలై 23, ప్రభాతవార్త</u>

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంధు జయప్రదం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వామ పక్ష విద్యార్థి సంఘ నాయకులు అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం తెలియజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు లు మాట్లాడుతూ విద్యరంగ సమస్యలు పరిష్కరించడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండు సంవత్సరాల అవుతున్నప్పటికీ విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్, ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వ స్కూల్ వ్యాన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని తెలిపారు. విద్యాసంస్థలబంద్ ను జయప్రదం చేసిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల జూనియర్ డిగ్రీ యాజమాన్యాలకు, విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మేడి శేఖర్ మణికంఠ, వరుణ్, వికాస్, పొంగంటి రాజేష్, అజయ్, పవన్, ముద్దమల్ల విష్ణు, హర్షవర్ధన్, నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

<u>రేగొండ జూలై 23 ప్రభాతవార్త :</u>



మండల కేంద్రంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీయ మార్గాన్ని ఆచరిస్తూ, నిరాడంబరతో పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కొరకు అనునిత్యం శ్రమిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ మాజీ అధ్యక్షురాలు, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదినం సందర్భంగా ఈరోజు రేగొండలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కట్ చేసి, వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జాతీయ నాయకురాలుగా ఉన్న మీనాక్షి నటరాజన్ హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, సింప్లిసిటీగా ఉంటుందన్నారు. ఆమె సాధారణ రీతిలో పార్టీ కార్యక్రమాలకు హాజరవ్వడం జరుగుతుందని, అటు ఢిల్లీకి వెళ్ళినా, ఇటు హైదరాబాద్ కు వచ్చినా ఫ్లైట్ లో కాకుండా రైలులో ప్రయాణం చేస్తుందని అన్నారు. 2029 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ఏకైక లక్ష్యంగా మీనాక్షి నటరాజన్ అహర్నిశలు పనిచేస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. వారికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఎమ్మెల్యే వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రమాదాదేవి, జిల్లా నాయకులు పున్నం రవి, మోడం ఉమేష్ గౌడ్, మైస బిక్షపతి, పట్టెం శంకర్, మ్యకల బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, సామల సురేందర్ రెడ్డి, కోలేపాక సాంబయ్య, రెంటాల సదానందం, మైస సంజీవ్, పొన్నగంటి వీరబ్రహ్మం, గండి తిరుపతి గౌడ్, జంగేటి సుధాకర్, ఎండి షాబీర్, ఎడ్ల మల్లారెడ్డి, ఎర్రబాటి రామారావు, మల్లయ్య, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోనస్ రైతులకు అందేనా..?

## రెండు నెలలు దాటినా జాడ లేని బోనస్

<u>అశ్వాపురం(ప్రభాత వార్త)</u>

రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు ఇస్తామన్న బోనస్ ఇంకా రైతుల ఖాతాలో జమ కాలేదని,గత వానాకాలం సీజన్ లో మాత్రమే రైతులకు సన్న వడ్లకు బోనస్ ఇచ్చారని,తదుపరి ఏసంగి సీజన్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి ఇంతవరకు బోనస్ ఇవ్వలేదని.సుమారు ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలు దాటినా ఇంతవరకు బోనస్ పడక ఇబ్బందులు పడుతున్నామని.ప్రభుత్వం మద్దతు ధర మాత్రమే రైతుల ఖాతాలో జమ చేశారని బోనస్ వేయలేదని మండల రైతులు ఆవేదన చెందుతున్నారు.దిగుబడి తగ్గినా బోనస్ వస్తుందన్న ఆశతో సన్నవడ్లు సాగుచేస్తే ఇంతవరకు బోనస్ ఊసే లేదని,ఎవరిని అడగాలో కూడా అర్థం కావట్లేదని రైతులు వాపోతున్నారు.ఖరీఫ్ సీజన్ మొదలయ్యిందని,ఈ సమయంలో బోనస్ పైసలిచ్చినా పెట్టుబడులకు ఉపయోగపడుతుందని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నామన్నారు.ఈ విషయంపై ప్రభాత వార్త డి ఎస్ ఓ ని వివరణ అడుగగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని,నిధులు మంజూరు కాగానే రైతుల ఖాతాలో బోనస్ పైసలు జమ చేయటం జరుగుతుందని తెలియచేసారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి

## -మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్

బయ్యారం,జూలై23,ప్రభాతవార్త:




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎంపీటీసీ, జెడ్పిటీసీ, సర్పంచ్, వార్డుమెంబర్‌లలో బిజెపి పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి మండలపార్టీ కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండలపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో ముఖ్య అతిథిగా ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి శ్రీనివాస్‌నాయక్, ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ సేనాపతి మురళి, మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, మండల కార్యదర్శి ఊకె రామ్మూర్తి, బిజెపి స్థానిక ఎన్నికల కన్వీనర్ తుమ్మల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలు ఉచితాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నంబూరి రామకృష్ణ, జిల్లా ప్రతినిధి మోకాళ్ళ విశ్వేశ్వర రావు, పొన్నం రామారావు, దాసరి క్రాంతి, రాంబాబు, జై, లక్ష్మిపతి, శ్రీనివాస్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నివారణలో పోషకాహారం కీలకం

## -ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు


మహబూబాబాద్ టౌన్,జూలై23,ప్రభాతవార్త:



దేశంలో క్షయవ్యాధి నివారణలో పోషకాహారం ఎంతో కీలకమని ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాది గ్రస్థులకు కాలోజి వాకర్స్ అసోసియేషన్ సహకారంతో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాది నయం కావాలంటే క్రమం తప్పకుండా మందులు వాడడం తప్పనిసరి అని, పోషకాహారం తీసుకోవడం ద్వారా శరీర సామర్ధ్యం పెరుగుతుందని త్వరగా కొలుకునే అవకాశం ఉందన్నారు. న్యూట్రిషన్ కిట్లు అందించిన కాలోజి వాకర్స్‌ను ఆయన అభినందించారు. పట్టణ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, హెల్త్ ఎక్స్‌టెన్షన్ అధికారి తోట శ్రీనివాస్, కాలోజి వాకర్స్ సభ్యులు మల్లారెడ్డి, కిషన్‌నాయక్, విద్యాసాగర్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్, ఆరోగ్య శాఖ సిబ్బంది రాజేందర్, అశోక్, అక్బర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

మహబూబాబాద్ టౌన్,జూలై23,ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేలంపాట నిర్వహించారు. మొత్తం 44వాహనాలకు గాను 43వాహనాలను వేలంపాటలో పాల్గొన్న వారు కొనుగోలు చేశారు. 43వాహనాలకు గాను రూ.4,88,000/-ధరకు వేలం నిర్వహించగా వేలం పాటలో ఇట్టి వాహనాలకు రూ.10,22,500/- ధర రావడం జరిగింది. 109.5శాతం అప్‌సెట్ ధర మీద ఆదాయం రావడం జరిగింది. ఈ వేలంపాటలో సీఐ చిరంజీవి, ఎక్సైజ్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్‌గా అనిల్‌కుమార్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా అధనపు రెవెన్యూ కలెక్టర్‌గా కె.అనిల్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. గతంలో మహబూబ్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేశారు. అనంతరం ఆర్డివో కృష్ణవేణి, తహశీల్దారు రాజేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, సునిల్, రెవెన్యూ సిబ్బంది జిల్లా నూతన అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మహనీయులకు ఘన నివాళులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై23,ప్రభాతవార్త:



భారత దేశ స్వాతంత్ర్యానికి అమూల్యమైన సేవలందించిన మహనీయులు బాల్ గంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్, కెప్టెన్ లక్ష్మి సేహగాల్‌ల సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేతాజి సేవా సమితి సభ్యులు నాగరాజు అన్నారు. బుధవారం వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, వివేక్, గంగాధర్, రోహిత్, లక్ష్మినారాయణ, ఒబిలిశెట్టి రామకృష్ణ, శ్రీనివాస్, రఘు, మాజీ సైనికులు కొమ్ము కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి రేషన్‌కార్డుల పంపిణి

## -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటికేంద్రంలోని వీరబ్రహ్మం ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి పేదలను నిర్లక్ష్యం చేసిందని, పదేళ్ల పాటు ఒక్క రేషన్‌కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు. ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కష్టాలను అర్థంచేసుకొని వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందన్నారు. ఆహార భద్రతతో పాటు రేషన్‌కార్డు ద్వారా పేదలకు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో రేషన్‌కార్డు ద్వారా ఇచ్చే దొడ్డుబియ్యం దళారుల చేతిలోకి వెళ్తుందని, ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా పేదలకు ఉపయోగకరంగా ఉండేలానే ఉద్దేశ్యంతో సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రాజేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్, పార్టీ జిల్లా, పట్టణ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# వార్త కథనానికి స్పందన

## -ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం

## -సంతోషంలో ఏజెన్సీ ప్రజలు

బయ్యారం,జూలై23,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో సుమారుగా 90ఆమ్‌లెట్ గ్రామాలు, 29గ్రామపంచాయతీలు, 17రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. మండలం సరిహద్దు ప్రాంతం నుండి 20 నుండి 25కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. పలు గ్రామాలను కలుపుతూ ప్రధాన రహదారులు ఉన్నా బస్సు సౌకర్యం లేక ఏజెన్సీలోని పల్లె జనం సొంత వాహనాలు, ఆటోలపై ఆధారపడి ప్రయాణం సాగిస్తూ జీవనం గడుపుతున్నారు. దీనిపై జూన్ 20న మంత్రి పొంగులేటి బయ్యారం మండల పర్యటన సందర్భంగా ఏజెన్సీలో ప్రజలు ఆర్టీసీ బస్సుల కల నెరవేరేనా అనే వార్త పత్రికలో ప్రచురించబడిన కథనానికి ఎట్టకేలకు అధికారులు స్పందించారు. ఇటీవల నారాయణపురం, రామచంద్రాపురం గ్రామాల ప్రజలు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలసి ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతులు సమర్పించారు. దీంతో బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి బయ్యారం నుండి రామ చంద్రాపురం మీదుగా మిర్యాలపెంట గ్రామం నుండి ఇల్లందు వరకు ఏజెన్సీ పల్లెలను కలుపుతూ మహబూబాబాద్ డిపో నుండి పల్లెవెలుగు బస్సును మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ప్రారంభించయారు. దీంతో ఏజెన్సీ గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పందిపంపుల వాగు ఉధృతితో రాకపోకలకు అంతరాయం

## -ముందస్తు జాగ్రత్తలతో అధికారులు

బయ్యారం,జూలై23,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలం కోయగూడెం, సుద్దరేవు నుండి కంబాలపల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై పందిపంపుల వాగు, మసివాగు రెండు పొటేత్తడంతో సుద్దరేవు గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డుపై వాగు నీరు పొంగి ప్రవహించడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న తహశీల్దారు నాగరాజు, సిఐ రవికుమార్, ఎస్సై తిరుపతిలు బుధవారం మండలంలోని వాగుల ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగు ఉధృతి తగ్గిన తర్వాత రాకపోకలు సాగించాలని, రైతులు పొలం పనులకు వెళ్లే ముందు వాగు దాటే ప్రయత్నం చేయరాదని, చేపల వేటకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని గ్రామస్థులకు సూచించారు. రహదారికి అడ్డుగా ట్రాక్టర్ నిలిపి రాకపోకలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సందీప్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో కోడె మృతి

చిన్నగూడూరు,జూలై23,ప్రభాతవార్త:



మండలంలోని పగిడిపల్లి గ్రామ శివారు బావోజీతండాకు చెందిన బానోత్ భాషకు చెందిన కోడె విద్యుదాఘాతానికి గురై మరణించింది. ఉదయం మేతకు వెళ్లిన కోడె విద్యుత్ ట్రాన్స్‌ఫారం వద్ద మేస్తుండగా విద్యుత్‌షాక్ తగిలి మృతిచెందింది. కోడె విలువ 65వేల వరకు ఉంటుందని రైతు భాషను ప్రభుత్వం ఆదుకోవాలని తండా వాసులు కోరుతున్నారు.

# హామీలు అమలుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్

*నరసింహుల పేట.... జులై 23 ప్రభాతవార్త....*




గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు హామీలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు కావడం మంజూరైన రేషన్ కార్డులను ఈనెల 25న శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా లబ్ధిర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇవ్వండి

## మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి

*తొర్రూరు జూలై 23 ప్రభాత వార్త*



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు బుధవారం ఆయన హైదరాబాదులో గాంధీభవన్ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు కుమార్ రావు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అన్ని విధాలుగా అర్హతలతో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తప్పకుండా అవకాశం కల్పించాలని వారు కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్ ఉన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు న్యాయం

*తొర్రూరు జూలై 23 ప్రభాత వార్త*

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నె పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోస్ అన్నారు. బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేదల కష్టాలను అర్థం చేసుకొని ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పేదలకు రేషన్ కార్డులు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల నాయకత్వంలో తొర్రూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేపతకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అశోక్, సీనియర్ నాయకులు వల్లపు నారాయణ, రామగిరి సురేష్, చెవిటి సధకర్, పరశురాములు, యూత్ అధ్యక్షులు గద్దల మధు, రావుల రణధీర్ రెడ్డి, యుగేందర్, యాకయ్య, రామ్మూర్తి, సోమయ్య, లింగయ్య, చంద్రమోళి, వెంకన్న, రామ్మూర్తి, రాహుల్, రవి, రాములు, మురళి తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి లాభాలు

*తొర్రూరు జూలై 23 ప్రభాతవార్త*



మహాలక్షి ్మ పథకంతో ఆర్టీసీ సంస్థకు లాభాలు రావడం హర్షనీయమని తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. మహాలక్షి ్మ పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం వినియోగించుకున్న శుభ సందర్భంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మహిళా ప్రయాణికులను, డ్వాక్రా మహిళలను సత్కరించారు. డి ఎం పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్, ఎంపీడీవోలు మాట్లాడుతూ...ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడంతో మహిళలకు భద్రత, ఆర్థిక ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ జీరో టికెట్లు జారీ చేసి, టికెట్ల చార్జీల్ని ప్రభుత్వం భరించి ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకువస్తుందన్నారు. మహాలక్షి ్మ పథకంతోమహిళలు కు ప్రతినెలా అయ్యే రవాణా ఖర్చులు పూర్తిగా తగ్గాయన్నారు. డిఎం పద్మావతి, ఎంఈఓ బుచ్చయ్య మాట్లాడుతూ.... మహాలక్షి ్మ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్ల పాత్ర ప్రశంసనీయమని తెలిపారు. ఈ పథకంతో ఆర్టీసీ సంస్థ రూ.6,671 కోట్లు ఆర్జించిందని తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ సంస్థను ఆదరించి కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ విజయ్ కుమార్, ఎం సి గోపాల్ రెడ్డి, ఎస్ఎం మల్లికార్జున్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ.12ల 55 వేల విలువైన గంజాయి పట్టివేత

## 7రిపై కేసు నమోదు,2 వాహనాలు స్వాదీనం

*నెల్లికుదురు, జులై 23, ప్రభాత వార్త*

దుర్గాభవాని శివారులో బుధవారం ఉదయం సమయంలో వాహన తనిఖీ చేస్తుండగా అనుమాన వచ్చిన వాహనాలు తనిఖీ చేయగా గంజాయి పట్టుబడ్డట్లు స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు తెలిపారు. సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... తనిఖీ చేస్తున్న సమయంలో రెండు వాహనములు ఆటో ఎర్టిగా కార్ అనుమానాస్పదముగా ఉండడంతోఅట్టి వాహనములు తనిక్ చెయ్యగా ఆటో లో 2 ప్యాకెట్టులు(4 ర్ణీ !! 100ణ్ణు) ఎర్టిగా వాహనములో 10 ప్యాకెట్టులు (21 ణ్ణ) అట్టి వ్యక్తుల వివరాలు తెలుసుకొనగ 1. మేకపోతుల వేణుగోపాల్ రెడ్డి తండ్రి అప్పిరెడ్డి గ్రామము ఆలేరు 2 ఉప్పుగండ్ల ప్రభాకర్ తండ్రి రామానందం గ్రామము పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ 3 భారీ రాజబాబు తండ్రి లచ్చుమయ్య గ్రామము చిత్తూరుకొండు మల్కానగిరి డిస్ట్రిక్ట్ ఒడిస స్టేట్ 4. దీపక్ పటేల్ తండ్రి బాలు పటేల్ గ్రామము మల్కానగిరి డిస్ట్రిక్ట్ ఒడిస్సా స్టేట్ 5 రోహిత్ కుమార్ జస్వాల్ తండ్రి రామ్ లఖన్ లాల్ జస్వాల్ గ్రామము సెలాహో తగునా పూర్ మధ్యప్రదేశ్ 6 రంకిరెడ్డి వెంకటస్వామి తండ్రి సుబ్బారావు గ్రామము బల్లవారి స్వీట్ రాజమండ్రి గోదావరి డిస్ట్రిక్ట్ 7. రామ్ లాల్ తండ్రి గోపాల్ రాజస్థాన్ స్టేట్ లు జైలులో ఒకరినొకరు పరిచయం అక్రమమైన మార్గంలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో ఒడిస్సా నుండి హైదరాబాదుకు ఎండు గంజా తీసుకొని వెళ్తుంటే నెల్లికుదురు మండలం దుర్గాభవాని తండా క్రాస్ వద్ద వాహనాలను తనిఖీ చేసుకుంటూ సదరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసి జైలుకు తరలించిన్నట్లు ఎస్ఐ తెలిపారు.






# ఆగ్రోస్ కేంద్రాన్ని పరిశీలించిన ఏవో

*చిన్నగూడూరు,జూలై23,ప్రభాతవార్త:*



చిన్నగూడూరు మండలకేంద్రంలోని ఆగ్రోస్ ఎరువుల దుకాణంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ బుధవారం సందర్శించి పరిశీలించారు. మండలంలోని యూరియా కొరత లేదని తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు అవసరం మేరకే ఆధార్‌కార్డుతో యూరియా తీసుకోవాలని తెలిపారు.

# వర్షాల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

*నరసింహుల పేట... జూలై 23 ప్రభాత వార్త....*



వర్షాల పట్ల సిబ్బంది అప్రవత్తంగా ఉండాలని ఎంపీడీవో రాధిక సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని ఆఖీరు వాగు ప్రాంతం కౌశల్యదేవి పెల్లి ఆఖీరు వాగు ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారుల సూచనల మేరకు వర్ష ప్రభావం ఉన్నందున ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సంబంధిత వివరాలను జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆమె సూచించారు. పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ సాయి కృష్ణారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*తొర్రూరు జూలై 23 ప్రభాత వార్త*

మండలంలోని చర్లపాలెం గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో లక్ష్మీ ్మనరసింహ హాస్పిటల్ హనుమకొండ సహకారంతో బుధవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వై. అశోక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ తేజస్విని బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళలు చాలా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ వారి యొక్క ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించడం లేదని అన్నారు. ఆరోగ్యాన్ని చెక్ చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ మహిళలు ఎక్కువగా రకరకాల క్యాన్సర్ బారిన పడుతున్నారని, తగు జాగ్రత్తలు తీసుకొని అప్పుడప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ, హాస్పిటల్ సిబ్బంది సుభాష్, కృష్ణవేణి, స్రవంతి, రాజేష్, గ్రామపంచాయతీ కారోబార్ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాత వార్త*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సందర్శించి హాజర్ పట్టికను, రికార్డు లను పరిశీలించి వైద్యాధికారులకు, సిబ్బంధికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అధికంగా నమోధవుతున్నందున ఈ నెలలో కాన్పు కు వున్నవారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని, ఒకవేళ హై రిస్క్ గా వున్న గర్భిణీ స్త్రీలను అన్నీ వసతులు వున్న ప్రభుత్వ వైద్యశాలలకు ముందుగానే తరలించాలని ఆయన తెలిపారు.ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, మురికి కాల్వలలో, ఇంటి



పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ వుండకుండా చూసుకోవడం పైన ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ శివ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలుర పరిణతి దిశగా సూపర్‌నోవా శిబిరం విజయవంతం

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాత వార్త*

డబ్ల్యూ ఎం ఎస్ ఎస్ బాయ్స్ 4 చేంజ్ కార్యక్రమం కొత్తగూడ లో జూలై 19 న ఆశ్రమ హై స్కూల్ నందు వాయిస్ 4 సంస్థ ఆధ్వర్యంలో బాయ్స్ 4 చేంజ్ కార్యక్రమం నిర్వహన 10 రోజుల సూపర్ నోవా శిబిరం విజయవంతంగా ముగిసిందని పాఠశాల హెచ్ఎం సారయ్య తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ జూలై 10న ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం, బాలుర వ్యక్తిత్వ వికాసం, సమాజ మార్పు పట్ల చైతన్యం కలిగించే లక్ష్యంతో సాగిందన్నారు.ఈ శిబిరంలో బాలురకు లైఫ్ స్కిల్స్, లింగ సమానత్వం, మానసిక ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు, భవిష్యత్ ప్రణాళికలు, విద్య, వృత్తి అవకాశాలు వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించబడిందన్నారు. ప్రతిరోజూ ప్రత్యేక అంశాలపై చర్చలు, మోటివేషనల్



సెషన్లు, క్రియాశీలత ఆధారిత శిక్షణలు నిర్వహించబడటం ద్వారా విద్యార్థులు ప్రేరేపితులయ్యారు.బాలురు తమ బలాలు, బలహీనతలు తెలుసుకోవడం, స్వీయ అవగాహన పెంపొందించుకోవడం, లింగ ఆధారిత హింసను నిరసించే ధైర్యం, బాల్యవివాహాలపై అవగాహన వంటి కీలక విషయాల్లో చైతన్యం పొందారు. అలాగే, విద్య యొక్క ప్రాముఖ్యత, సమాన హక్కులతో కూడిన సంబంధాల అవసరం అని తెలిపారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాల సమస్యలపై అధికారులతో అత్యవసర సమావేశం

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాతవార్త*

ఎటుతెరుపని వర్షాల కారణంగా విపత్తులు తేలేత్త కుండా అత్యవసర సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజా రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజు మాట్లాడుతూ వర్షాకాలమూలో ఎలాంటి విపత్తులు రాకుండ ముందస్తు తగు చర్యలు తీసుకొనుటకు జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు.సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి సమావేశంలో పంచాయితీ కార్యదర్శులకు రోడ్ మార్గం లో నీటి ప్రవాహం ఎక్కువ ఉన్న మరియు కల్వర్ట్ బ్రిడ్జి ల వైపు ప్రజలను ప్రయాణం చేయకుండ ఉంచాలని చెప్పడం జారిగినదన్నారు. ఎక్కువ గా వర్ష పాతము ఉన్నప్పుడు ఉరుములు మెరుపులు వచ్చేటప్పుడు రైతులు మరియు ప్రజలు ఇంట్లోనే ఉండాలని వారికి గ్రామములో చాటింపు ద్వారా తెలుపవలెను, వరి ఇతర వ్యవసాయమూలో పంట నష్టం జరిగిన వెంటనే వ్యవసాయ శాఖ వారికి



అట్టి వివరాలు తెలుపవలెను, ప్రాణ నష్టం కాని, ఇతర సాదు జంతువులు ప్రాణ నష్టం జారిగేతే వెంటనే తెలుపవలెను, చెరువుల వద్ద గండి పడటం లాంటివి ఉంటే ముందస్తుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవలి, గ్రామంలో ఎలాంటి విపత్తులు జారిగేతే వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామములో ఉన్న యువకులు నలుగురినీ గుర్తించి ఏమైనా నష్టం సంభవిస్తే వారి ద్వారా సమాచారం ఇచ్చేటట్లు గా వారి వివరాలు సేకరించి తగు ఏర్పాట్లు పంచాయతీ కార్యదర్శులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రామకృష్ణ, ఆర్ ఐ పరమేష్ , పాల్గొన్నారు.

## ప్రాణాలను పణంగా పెట్టి... విద్యుత్ అంతరాయాన్ని తీర్చిన

### : లైన్ మేన్ హైమద్, సురేష్

కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాత వార్తెండు తోజులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఏజెన్సీ ప్రాంతంలోని పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం అంధకారంలో గత రాత్రి నుండి మండలం లోని కొత్తపల్లి గ్రామం.విద్యుత్ అంతరాయాన్ని గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ పునరుద్ధరించేందుకు పూనుకున్నారు. వర్షం కారణంగా పలుచోట్ల ఇన్సులేటర్లు పగిలిపోవడంతో స్థానంలో కొత్త ఇన్సులేటర్లను అమర్చి విద్యుత్ పునుద్ధరించారు.విద్యుత్ పునరుద్ధరణ చేసేందుకు మండల విద్యుత్ శాఖ అధికారులు నీటి వరద సైతం లెక్కచేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి విద్యుత్తును పునరుద్ధరించడంతో ఆ గ్రామంలో పలువురు విద్యుత్ శాఖ అధికారులైన అసిస్టెంట్ లైన్మెన్ మహమ్మద్ హైమద్ పాషా, ఆవుల సురేష్ లను అభినందించారు.



## రైతులకు అన్నదానం చేసిన జాడి వెంకటేశ్వర్లు

*గంగారం జులై 23 ప్రభాతవార్త*

గంగారం మండల కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ కు బుధవారం 12 వందల యూరియా బస్తాలు దిగుమతి కావడంతో మండలంలోని వివిధ గ్రామాల నుండిఆగ్రోస్ వద్దకు రైతులు అధిక సంఖ్యలో వచ్చారు ఆగ్రోస్ వద్ద ఉన్న రైతులను గమనించిన గంగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తన స్వంత ఖర్చులతో రైతులకు అన్నదానం చేశారు దీనితో వారి ఆకలి తీరడంతో రైతులు వారికి కావాల్సిన యూరియా బస్తాలను క్యూ లైన్లో ఉండి నిదానంగా తీసుకెళ్లారు రైతుల బాధను తెలుసుకొని కడుపునిండా అన్నం పెట్టిన జాడి వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలిపారు

## వసతి గృహాలను తనిఖీ చేసిన ఆర్డీవో

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాత వార్త*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికల) వసతి గృహాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, స్థానిక తాసిల్దార్ రాజు, లతో కలిసి తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వసతి గృహంలోని స్టోర్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు రుచికరమైన వంటలు అందిస్తూ, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.





## చేపల వేటకు వెళ్లి రాళ్ల తోట్టే వాగులో వ్యక్తి గల్లంతు

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాత వార్త*

చేపల వేటకు వెళ్లి రాళ్ల తోట్టె వాగులో వ్యక్తి గల్లంతైన సంఘటన మండల కేంద్రంలోని బోరు గుంపు సమీపంలో చోటు చేసుకుంది. చేపల వేటగాళ్లు తెలిపిన ప్రకారంగా వివరాలు ఎలా ఉన్నాయి. ఆగుబోయిన నరేష్ 25 చాపల వల పట్టుకొని ఉదయం వేటకు వెళ్లగా రాళ్ల తోట్టె వాగులో చేపలు పడుతుండగా ఒక్కసారిగా వాగు ఉధృతంగా ప్రవహించడంతో కొట్టుకు పోయడాని కుటుంబికులు తెలిపారు. పోలీసు అధికారులు ఎం ఆర్ ఓ రాజు, ఎం పి డి ఓ రోజా రాణి, డీ ఎస్పీ తిరుపతిరావు గూడూరు సిఐ సూర్య ప్రకాష్ సంఘటన చేరుకొని ఈత గాలతో గాలింపు చర్యలు సాయంత్రం వరకు చేపట్టారు. అయినా శివ ఆచూకీ తెలియ రాలేదు. చేపల వేటకు ఎవరు వెళ్లొద్దని , పాకాల చెరువులో ముసల్లో ఉన్నాయని ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కావున ఎవరు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## ఎరువులు ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాత వార్త*



ఎరువులు ఎక్కువ ధరకు ఇక్కడ ఇస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ ఇంచార్జ్ అధికారి అజ్మీర శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని యూరియా , పురుగుమందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ యొగు తనిఖలో భాగంగా గోధారములలో ఇటువంటి ఎరువుల బస్తాల నిల్వాలను స్టాక్ రిజిస్టర్ మరియు ఇపాస్ మిషయాలతో ఉన్నటువంటి నిల్వాలను చూడడం జరిగిందన్నారు. ఎరువుల డీలర్లు తప్పని సరిగా ఇపాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు చేయలని ఆదేశించారు. మండలములోని పంటలకు అవసరమైన యూరియా మరియు ఇతర ఎరువుల నిలవ సరిపడ ఉన్నయాని ఇంకా కావలిసిన ఎరువులని సరఫరా చూస్తామని మండలములోని రైతులు ఎవరు ఆందోళన చెంద వద్దని తెలిపారు. ఎరువుల దుఖాగా యజమాములు ఎవరైన అధిక ధరలకు ఎరువులు విక్రయించనట్లైతే వారిపైన చట్ట రీతా చెర్యలు తప్పవని హెచరించారు. ఆయన వెంట ఏవో జక్కుల ఉదయ్ , ఏఈఓ రాజు ఉన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన ఆర్డీవో

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాత వార్త*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికల) వసతి గృహాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, స్థానిక తాసిల్దార్ రాజు, లతో కలిసి తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వసతి గృహంలోని స్టోర్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు రుచికరమైన వంటలు అందిస్తూ, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.





## బస్సును ప్రారంభించి... అందులోనే ప్రయాణించి...

### సందడి చేసిన మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్

గూడూరు, జూలై 23, ప్రభాతవార్త

మారుమూల గిరిజన గ్రామాలను కలుపుతూ నూతనంగా ఆర్టీసి బస్సు ను ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ గంట పాటు అందులోనే ప్రయాణించి అందరిలో జోష్ నింపారు. మహబూబాబాద్ ఆర్టీసి డిపో వారి ఆధ్వర్యంలో నర్సంపేట రూట్‌లోని నక్కబండ స్టేజి నుండి ఎర్రకుంటతండా, కొంగరగిద్ద, మట్టెవాడ, ఊట్ల, కొమురంభీం, మచ్చర్ల గ్రామాల మీదుగా గూడూరుకు కొత్తగా బస్సు ను నడిపేందుకు నిర్ణయించిన అధికారులు బుధవారం ఆ సర్వీస్ ప్రారంభానికి ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ నక్కబండ స్టేజి వద్ద పచ్చ జెండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఆయన కూడా అదే బస్సులో ఎక్కి గూడూరు వరకు ప్రయాణించారు. మార్గమధ్యంలోని అన్ని గ్రామాల వద్ద గ్రామస్తులు, మహిళలు ఆర్టీసి బస్సుకు, ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. మట్టెవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమం ఎమ్మెల్యేను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డిపోమేనేజర్ శివప్రసాద్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### ఎంజెపి గురుకుల పాఠశాల, ప్రభుత్వ వైద్యశాల తనిఖీ

రేగొండ జూలై 23 ప్రభాతవార్త :

విద్యా వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి



బాపూలే గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, క్లాస్ రూములను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ అవర్ణకు సూచించారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. వంటకు ఉపయోగించే కూరగాయలు,



పప్పులు, మాంసం నాణ్యత పాటించాలని అన్నారు. ఏదేనిన సమస్య ఏర్పడితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురుకుల పాఠశాలలో కూరగాయలు నిల్వ ఉంచడానికి ప్రత్యేక ర్యాక్ లు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించారు. ఎలాంటి జబ్బులతో ఆసుపత్రికి వస్తున్నారు అని దయచేసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలందిస్తేనే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్



వార్డులను పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు బారిన పడిన వారి వివరాలు వెంటనే పై అధికారులకు తెలుపాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన ముదస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని



పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, ఇంచార్జి డిఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఆసుపత్రి వైద్యులుడా హిమబిందు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిసిఓ స్వప్న, ఏటీపీ సాగర్, ఉపాధ్యాయులు రాజేందర్, అశోక్, సందీప్, మానస, రాజేంద్ర ప్రసాద్, ప్రవీణ్ కుమార్, సంజీవ, సతీష్, అక్బర్, శ్రీనివాస్, మహేందర్, పిఈటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో జిల్లా కలెక్టర్ తనిఖీలు

### వైద్యశాల, పాఠశాలల పరిశీలన

గూడూరు, జూలై 23, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం గూడూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలను, విద్యా సంస్థలను తనిఖీ చేసారు. తొలుత స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి విభాగాన్ని, ఇన్ పేషంట్ వార్డును, ఫార్మసీ కౌంటర్‌ను పరిశీలించారు. విధి నిర్వహణలో ఉన్న వైద్యులతో మాట్లాడి రోగులకు అందిస్తున్న సేవల గురించి, అందుబాటులో ఉన్న మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషంట్లుగా వైద్యం పొందుతున్న వారితో కూడా కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఓపి విభాగంలో రిజిష్టర్లను తనిఖీ చేసారు. ఈ వర్షాకాలం సీజన్‌లో వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం



స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు ముందంజలో ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అక్కడి నుండి బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకులాన్ని కలెక్టర్ సందర్శించారు. గురుకులం పరిసరాలను, తరగతిగదులను, డార్మెటరీలను, స్టోర్‌రూంను, కిచెన్‌రూంను క్షుణ్ణంగా పరిశీలించారు. మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతిగదుల్లోకి వెళ్లి నేరుగా విద్యార్థినులతో మాట్లాడి వారి విద్యా ప్రగతిని పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన కలెక్టర్ వారికి పలు ఆదేశాలు జారీ చేసారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ నిత్యం సానిటేషన్ నిర్వహించాలని, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ విధిగా నిర్వహించాలని సూచించారు.



## గోదావరి జలాలు అందించి పంటపొలాలను కాపాడుతాం

### - అశ్వరావుపల్లి రిజర్వాయర్‌నుంచి నీటి విడుదల
### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, జూలై 23 ప్రభాతవార్త :



దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గం లోని ప్రతీఎకరానికి సాగునీరు అందిస్తా మని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి రైట్ మెయిన్ కెనాల్ చిటకోడూరు కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేసి షేటర్లు ఓపెన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పటి వరకు సరైన వర్షపాతం నమోదు కాలేదన్నారు. రైతులు నార్లు వేసుకొని వర్షంకోసం ఎదురుచూస్తున్నారని, రైతులు నాట్లు వేసుకోవడానికి సాగునీరు అందించడానికి నేడు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల పంటలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. రైతులు కాలువల ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల పంటలను కాపాడేందుకు ఆన్, ఆఫ్ పద్ధతిలో 10రోజులపాటు నీటిని విడుదల చేసి మరో పది రోజులు నీటి విడుదల చేసి ఆపనున్నట్లు తెలిపారు. ఈవిధంగా పంటలకు సాగు నీరు అందిస్తామని ఇందుకు రైతులు సహకరించాలని తెలిపారు. ప్రతీ రోజు గోదావరి నుండి నీటిని లిఫ్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నామని, ఏదేమైనా రైతుల పంటలకు నీరు అందించి పంట పొలాలను కాపాడే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు. మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, గుడిపంశీధర్‌రెడ్డి, బొల్లంఅజయ్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బచ్చన్నపేట, జూలై 23 ప్రభాతవార్త :

బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు జనగాం నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి



జన్మదినం సందర్భంగా బచ్చన్నపేట చౌరస్తాలో కేక్‌కట్ చేసిన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కొత్తరేషన్‌కార్డులు మంజూరుచేసిన ఘనత సీఎందే

*జనగామ రూరల్, ప్రభాతవార్త :* కొత్త తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద ప్రజలకు అండగా ఎన్నో సంవత్సరాల నుంచి వేచిచూస్తున్న కొత్త తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేసిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చి 20నెలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు, మహిళలకు, నిరుద్యోగులకు కార్మికులకు అండగా నిలిచి ఈరోజు ప్రజలకు సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 500కే సబ్సిడీగ్యాస్, 200యూనిట్ల విద్యుత్ సరఫరా, రైతులకు రుణ మాఫీ,రైతు భరోసా మరియు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత ఈ ప్రజాప్రభుత్వంకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న,సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు ,మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు బాలరాజ్, పాక్స్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు గనిపాక మహేందర్, గ్రామ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు చదగొండ కృష్ణరెడ్డి, సీనియర్ నాయకులు బడికే కృష్ణ స్వామి, బాల్నే సుధాకర్, కంసాని భాస్కర్‌రెడ్డి, సాధం మధుసూదన్, వల్లాల మల్లేష్, బత్తుల లక్ష్మీనారాయణ, పత్తి నరేందర్, జినుకల రాజు, తాండ్ర ప్రవీణ్, మహిళాకాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర కౌసల్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడకంచి లక్ష్మీ, ఎస్సీసెల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర నర్సింగరావు, రేషన్ డీలర్లు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

*నర్మెట, జూలై 23 (ప్రభాతవార్త) :*



భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలకేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకుడు దుర్గామాత ఆలయ చైర్మన్ బూస అంజయ్య ఆధ్వర్యంలో అనాథబాలల ఆశ్రమంలో కేక్‌కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక దుర్గామాత ఆలయం ఆవరణలో కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సారాబు మధు, ఏసర్ల అంజయ్య, గొట్టె రాజశేఖర్, రాజకుమార్, అనిల్, శివ, రాజు, శీను, పరుశరాములు, కనకయ్య, ప్రభాకర్, రవీందర్, బాలయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు వైద్యపరీక్షలు

*బచ్చన్నపేట, జూలై 23 (ప్రభాతవార్త) :*



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలతో పాటుగా ఆదర్శ పాఠశాలలోని వసతి గృహంలో ఉండే విద్యార్థినిలకు పాఠశాలను బుధవారం మండలఆరోగ్యశాఖ, మండల మెడికల్ ఆఫీసర్ సుచరితా ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలలో విద్యార్థినులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి మూడు నెలలకోసారి ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. ప్రతి త్రైమాసికంలో బాలికల డేటా పర్యవేక్షించబడుతుందని, అవసరమైతే, స్థానిక వైద్యులు ఆసుపత్రుల సహాయంతో వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయబడతాయన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు కెజీబివి వెనుకబడిన వర్గాలకు చెందిన బాలికలకు విద్యను అందించడానికి స్థాపించబడ్డాయి. ఈ పాఠశాలలు బాలికల విద్యతో పాటు వారి ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షిస్తాయన్నారు. ప్రతి మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా, విద్యార్థినుల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, చికిత్స అందించడానికి వీలవుతుంది. అవసరమైతే,పిహెచ్చి వైద్యులు కెజిబివి లను సందర్శించి అవసరమైన వైద్య సహాయం అందిస్తారన్నారు. ఈ విధంగా, కెజిబివిలు బాలికల విద్యతోపాటు వారి ఆరోగ్యాన్ని కూడా సంరక్షిస్తాయి అని అన్నారు. .ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.గీత, ఆర్.బిఎస్.కె బృందం సభ్యులు అశోక్, కృపకర్, శౌరీన్, ఎఎన్ఎమ్ కవిత, ఆశవర్కర్ కవితా, ఆదర్శ హాస్టల్ వార్డెన్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి..

*నర్మెట, జూలై 23 (ప్రభాతవార్త) :*



రానున్న స్థానిక ఎన్నికల్లో భాజాపా సత్తా చాటాలని బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు శశిధర్ అన్నారు. నర్మెట మండలశాఖ అధ్యక్షుడు ధారావత్‌రాజు ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీ గెలుపు కోసం దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. ప్రతీకార్యకర్త గెలుపుకోసం కృషి చేయాలన్నారు. పంచాయతీ మండల జిల్లాపరిషత్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, బుచ్చిరెడ్డి, జంగిటీ నాగేశ్వర్, చెవులరాజు, పాతూరు నారాయణరెడ్డి, అవినాష్, మెతుకు సిద్ధులు, గంగం గాలిరెడ్డి సుధాకర్, వెంకటేష్, కపిల్, గోపాలచారి, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ పోటీకి సిద్ధం

*బచ్చన్నపేట, జూలై 23 (ప్రభాతవార్త) :* స్థానిక సంస్థల ఎన్నికలలో బచ్చన్నపేటలో అన్ని స్థానాల్లో బిజెపి పోటీకి సిద్ధంగా ఉన్నదని, ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థలఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపిపార్టీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బిజెపి నాయకత్వాన్ని తెలంగాణలో కోరుకుంటుందన్నారు. బచ్చన్నపేట మండలం బిజెపి మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధానం ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రజలు చూస్తున్నారని బిజెపి ని కోరుకుంటున్నారు అన్నారు. బచ్చన్నపేట మండలంలోని ప్రతీవార్డ్ నుండి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, అన్ని స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందన్నారు. కేంద్రం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేలా ప్రతీకార్యకర్త పని చేయాలన్నారు. ప్రజా సమస్యలపైన పోరాటంలో బిజెపి ముందుండాలన్నారు. కార్యక్రమంలో



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ బేజాడి సిద్దులు, సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, చిరంజీవి, శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మిన్నలాపురం జలంధర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు నీల కనకయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు రమేష్, ప్రవీణ్, చక్రపాణి, బీజేవైఎం ఉపాధ్యక్షులు గణేష్, బూతు అధ్యక్షులు భాస్కర్, దాసారం భాస్కర్, సిద్దులు, తిరుపతి పాల్గొన్నారు.

## హరీష్‌రావుకు ఘన స్వాగతం పలికిన నాయకులు

*చిల్పూర్, జూలై 23 (ప్రభాతవార్త) :*



మాజీమంత్రి టి.హరీష్‌రావుకు బుధవారం బీఆర్ఎస్‌నాయకులు స్వాగతం పలికారు. వేలేరు మాజీ జెడ్పీటీసీ చాడ సరితరెడ్డి వారంరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ పరామర్శకు వెళ్తున్న సందర్భంగా హరీష్‌రావు ను చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఏడవల్లి కృష్ణారెడ్డి, జంగం యాదగిరి, మాచర్ల గణేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు స్వాగతం పలికారు.

## బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం

*తరిగొప్పుల, జూలై 23 (ప్రభాతవార్త) :* బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండలకేంద్రంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్నాయని , నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఇల్లులేని పేదలకు ఆవాస్ యోజన కింద నిధులు ఇస్తే జనగామ నియోజకవర్గంలో అర్హులను పక్కనపెట్టి అనర్హులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఇల్లు కేటాయించడం బాధాకరం అన్నారు. సొమ్మొకేంద్రానిది సోకు రాష్ట్రానిది అన్నారు. రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలో జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేందుకు బూత్ అధ్యక్షులు, మండల నాయకులు కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికలకు సన్నద్ధం కావాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ



కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ప్రధాన పబ్బోజు రామ్ బ్రహ్మచారి, కొన్నె రాజు, తలకొక్కుల శ్రీనివాస్, మూడవత్ రాజునాయక్, చిలువేరు వెంకటేష్, కావటి రాజు, బెల్లం రమేష్, భూక్య శ్రీకాంత్‌నాయక్, గుగులోత్ ప్రవీణ్ నాయక్, వద్లూరి రాజశేఖర్, అరవింద్, అనిల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

*తరిగొప్పుల, జూలై 23 (ప్రభాతవార్త) :* మండలపరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను స్థానిక తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజా ప్రతాప్‌తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. పాఠశాల స్థితి గతులు, సౌకర్యాలు, తరగతి గదులు, వంట గది, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి తెలిపారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. అనంతరం మండల వ్యవసాయ విస్తరణ అధికారి విక్రమ్ మనోహిత్‌తో కలిసి మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. యూరియా రైతులకు అందుబాటులో ఉండాలని, నిర్ణిత ధరలకే ఎరువులు, మందులు విక్రయించాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్ రికార్డులు పరిశీలించి ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని దుకాణదారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామారావు, ఎంఆర్ఐ ఆంధ్రయ్య, ఏంఐఒ ప్రవళిక పాల్గొన్నారు.

## స్థానిక సమరంలో అన్నిస్థానాల్లో పోటీకి సన్నద్ధం కావాలి

*రఘునాథపల్లి, జూలై 23 (ప్రభాతవార్త) :* మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవన్లో బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బిజెపి నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటుందన్నారు. రఘునాథపల్లి మండలం అంటేనే చైతన్యం కలిగిన గడ్డ ఇక్కడ యువత పోరాటంలో ముందుంటారన్నారు. మోడీ దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించే విధానం ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రజలు చూస్తున్నారని, బిజెపి ని కోరుకుంటున్నారన్నారు. రఘునాథపల్లి మండలంలోని ప్రతివార్డ్ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ అన్ని స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందన్నారు. కేంద్రం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేలా ప్రతీకార్యకర్త పని చేయాలి అన్నారు. ప్రజా సమస్యలపైన పోరాటంలో బిజెపి ముందుండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్యాగూరి ప్రభాకర్, వల్లాల ఉపేందర్, దామోదర్ రెడ్డి, యామంకి కొమురెల్లి, మండల ప్రధాన కార్యదర్శులు ఉడుత రంజిత్ యాదవ్, తుమ్మలపల్లి సోమేశ్వర్, ఉపాధ్యక్షులు దైతల రంజిత్, నీలారపు వనేష్, బొల్ల అఖిల్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు చెవ్వరాజు, బూత్ అధ్యక్షులు వల్లాల శ్రీనివాస్, దొరగొల్ల రవి, బత్తోజు రాఘవేంద్ర, నాయకులు మంద రాములు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి కన్వీనర్‌ల ఎన్నిక

*తరిగొప్పుల, జూలై 23 (ప్రభాతవార్త) :* మండలంలోని జగ్గయ్యపేటలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంకం రాజారాం ఆధ్వర్యంలో జగ్గయ్యపేట కాలని కన్వీనర్‌లుగా ఏసోల్లా రాజు, సొంటెక్క మొగిలిలను బుధవారం ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన గ్రామ, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నూతన కన్వీనర్‌లు అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్, మాజీ వార్డ్ మెంబర్లు కొమురయ్య, సంపత్, కనకయ్య, వెంకటయ్య, సారయ్య, రాజు, అంజయ్య, రాజు, కర్నాకర్, చంద్రయ్య, గట్టయ్య, కనకయ్య,వెంకటేశ్వర్లు, కనకయ్య, తిరుపతి, ఓదెలు, అనిల్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.